నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 03, డిసెంబర్ 2022 16 పేజీలు





2లో...

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్



2 లో..

# అప్పుల ఊబిలో.. సర్పంచ్‌లు

-పనులు చేసినా పైసలు రాక ఇబ్బందులు

-నాలుగు నెలలుగా జీతాల్లేవ్

**ప్రభాతవార్త ప్రతినిధి, సూర్యాపేట :** గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా జనం వెళ్లేది సర్పంచ్ దగ్గరికే.. ప్రజల అవసరాలు తీరాలన్నా, ప్రగతి బాటలు వేయాలన్నా సర్పంచ్‌లదే కీలక భూమిక.. అలాంటి సర్పంచ్‌లు అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల ఊబిలో చిక్కుకొని కక్కలేక.. మింగలేక నరకయాతన పడుతున్నారు. పల్లె ప్రగతిలో భాగంగా ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, హరితహారం, ప్రకృతి వనాలు, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. చాలా గ్రామాల్లో సర్పంచ్‌లే ముందుండి ఈ పనులు పూర్తి చేయించారు. ముందుగా నిధులు రాకపోయినా..అధికారులు పనులు చేయాలని ఒత్తిడి,గత్యంతరం లేక అప్పులు చేసి ఉన్న పొలాన్ని,బంగారాన్ని తాకట్టు పెట్టి అభివృద్ధి పనులు చేస్తున్నామని నెలల తరబడి పంచాయతీలకు నిధులు రాకపోవడంతో వడ్డీలకు,వడ్డీలు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడిందని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



2 లో..

## సిఎం ఆశీర్వాదంతోనే.. ఇసుక మాఫియా

- కేంద్ర గనుల, పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

**తిరుమలగిరి డిసెంబర్ 02 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతోనే తుంగతుర్తి ప్రాంతంలోని మూసీ నది నుండి ఇసుక మాఫియా సాగుతుందని కేంద్ర గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గంలోని అర్వపల్లి, నాగారం మండలాలను పరిశీలించారు. అర్వపల్లి మండలంలోని బిక్కేరు వాగును పరిశీలించి అనంతరం తిరుమలగిరి మండలకేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో తుంగతుర్తి నియోజకవర్గ బూత్ కన్వీనర్లు, శక్తి కేంద్రాల ఇంఛార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చుకొని తెలంగాణ పదాన్నే వదిలేసిందని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు, బిడ్డతోనే ప్రభుత్వం నడుస్తుందని, వారి ఆశీర్వాదంతోనే కింది



2లో...

## తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతుంది

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సమైక్యవాదులు తెలంగాణ వనరులను ఏ విధంగా దోచుకున్నారో అదే విధంగా మళ్లీ ఇప్పుడు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణను అడ్డుకునేందుకు సమైక్యవాదులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ షర్మిళ, బండి సంజయ్, గవర్నర్ తమిళిసై వ్యవహారం, ఈడి, సిబిఐలు ఇవన్నీ చూస్తుంటే ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంపై దాడి చేస్తున్నట్లుగా

## ప్రభుత్వ కార్యాలయాల్లో.. చెట్ల నరికివేత



ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ కార్యాలయాలలో భారీ చెట్ల నరికివేత

నరికివేతలో ప్రజా ప్రతినిధులు

**ఆత్మకూరు ఎస్, ప్రభాతవార్త:** మొక్కలు పెంచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను ప్రవేశపెట్టి కోట్ల రూపాయలు ఖర్చు చేసి చెట్లను నాటుతుండగా ఆత్మకూరు మండలంలోని ప్రజా ప్రతినిధులు ఇష్టానుసారంగా 15 నుండి 20 సంవత్సరాల వయసు గల చెట్లను నరికి వేస్తున్నారు.



2 లో..

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, మండల పరిషత్ కార్యాలయంలో గత 20 ఏళ్లుగా పెంచిన భారీ చెట్లను ఏదో ఒక సాకు చెప్పి నరికి వేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చెట్లను నరకాల్సి వస్తే తీర్మానం చేసి టెండర్లు పిలిచి నరకాల్సి ఉంది. టెండర్ల ద్వారా చెట్లను నరికిన డబ్బులతో ఆ కార్యాలయంలోని పలు అభివృద్ధి పనులకు సద్వినియోగం చేయాల్సి ఉండగా ప్రజా ప్రతినిధులు అధికారులు చెట్లను నరికే డబ్బులను పంచుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించేందుకు త్వరలో సెంట్రల్ బృందం వస్తుందని సాకుతో 15 నుండి 20 ఏళ్ల పెంచిన భారీ చెట్లను శుక్రవారం నరికేశారు. నవిలేనార, వేపచెట్లను సైతం నరికివేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పలుమార్లు భారీగా పెరిగిన చెట్లను నరికి మాజీ ప్రజా ప్రతినిధి బొగ్గుబట్టీలకు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

**సూర్యాపేట, డిసెంబర్ 02, ప్రభాతవార్త:** పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని కేంద్ర సినియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నీతిష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నీతష్ వ్యాస్, రాష్ట్ర సీఈఓ వికాస్ రాజ్, 33 జిల్లాల ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా సవరణ 2023 పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని , ఎన్నికల కమిషన్ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఓట్ల తొలగింపుపై ఎలాంటి వివాదాలకు తావు లేకుండా , నిబంధనలను పకడ్బందీగా పాటిస్తూ క్షేత్రస్థాయి విచారణ తర్వాత మరణించిన వారిని, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు రెండు సార్లు స్వీకరించుకొని జాబితా నుంచి తొలగించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాల వివరాలు, ఓటరు జాబితాలో వస్తున్న అభ్యంతరాలు, నూతన ఓటర్ దరఖాస్తులు , ఓటర్ కార్డుల పంపిణీ, ఆధార్ కార్డు ఓటర్ ఐడి లింక్ేయడం పై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లాలో 17 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవచ్చుని, 18 సంవత్సరాలు నిండిన తర్వాత వారికి ఓటు హక్కు లభిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇక పై 4 సార్లు (జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1 అక్టోబర్ 1) ఓటర్ జాబితా అప్డేట్ అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల నుంచి ఆధార్ కార్డు వివరాలు తీసుకొని ఓటర్ ఐడి కి లింక్ చేయాలని, ఆదేశాల ప్రకారం ఇది తప్పనిసరి కాదని, ఓటర్లు అభ్యంతరం లేకపోతే స్వీకరించాలని తెలిపారు. ఓటర్ నమోదు కార్యక్రమం పూర్తి పారదర్శకతో జరగాలని, ప్రతి వారం నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులకు అందజేయాలని, జాబితా ప్రజలకు సైతం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు . జిల్లాలో నూతనంగా జారీచేసిన ఓటర్ ఐడి కార్డులు వారికి అందే విధంగా పంపిణీ చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లాలో దివ్యాంగులు, సెక్స్ వర్కర్, ట్రాన్స్ జెండర్ లు వర్గాల్లో 18 సంవత్సరాల నిండిన వారందరికీ ఓటు హక్కు అందేలా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, ఆర్డీవోలు వెంకా రెడ్డి, కిషోర్ కుమార్ ,రాజేంద్ర కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఆశీర్వాదంతోనే ఇసుక మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థాయిలో లీడర్లు, నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు వ్యవహరిసూ_ మీరు తినండి, మేము తింటాం అనే రీతిలో అవినీతికి పాల్పడుతున్నారని చెప్పారు. ఇక ్కడ ఇసు క దందా చేస్తూ మూసీ నదిలో ఇసుక తోడేసి నీళ్లు లేకుండా చేశారని మూసీ నదికి వెళ్లి చూసి వచ్చానని, మూసీలో జెసిబి పెట్టి ఇసుక తోడేస్తున్నారన్నారు. మూసీలో ఇసుక తోడేయడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని అక్కడి రైతులు చెప్పారని ఆయన తెలిపారు. అ వినీతి ప్రభుత్వాన్ని అంతం చేయడం కోసం బిజెపి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత మోడీ వచ్చే కంటే సంవత్సరం ముందు ఈడి వస్తుందని చెప్పడం హాసా ్యస్పదం అన్నారు. ఎక్కడ అవి నీతి జరిగినా ఐటి, ఈడి దాడులు చేస్తారని చెప్పారు. కవిత మాటల్లో మేము ఏం చేసినా మా దగ్గరకు ఈడి, ఐటి రాదని ఎవరు ముట్టుకోవద్దని చెప్పిందన్నారు. మంత్రి మల్లారెడ్డి కాలేజీలలో జరిగిన ఈడి దాడులలో కోట్ల రూ పాయలు దొరికాయని చెప్పారు. రాబోయే రోజులలో బిజెపి పార్టీ ద్వారానే తెలంగాణ అవినీతి ప్రభుత్వాన్ని కూల దోస్తామని చెప్పారు. తెలంగాణ రా ష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏరా ్పటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్య క్ర మంలో ్భవనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ చాడ శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, ఎస్సీ సెల్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్ చందర్, వై.దీన్‌దయాల్, ఎన్.యాదగిరి, తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

## అప్పుల ఊబిలో సర్పంచ్‌లు

**(మొదటి పేజీ తరువాయి..)**

కేంద్ర, రాష్ట్ర ప్రభ్వుత్వాలు గత నాలుగు నెలల నుండి నిధులు మంజూరు చేయకపోవడంతో చేసిన పనులకు బిల్లులు రాక కనీసం సిబ్బందికి కూడ జీతాలు ఇవ్వలేని పరిస్దితిలో ఉన్నామని ఇంకా ఎన్ని రోజులు పంచాయతీలను సొంత డబ్బులతో నిర్వహించాలని సర్పంచ్‌లు వాపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే మంజూరు చేయడంతో పాటు గతంలో ఉన్న బకాయిలను సైతం చెల్లించి గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో కొనసాగేలాగ చూడాలని అలాగే నాలుగు నెలల జీతాలను వెంటనే అందించి ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని పలువురు ప్రభుత్వాలను కోరుతున్నారు.

# నార్కట్‌పల్లికి మహర్దశ

## రోడ్డు విస్తరణకు 22 కోట్లు మంజూరు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

నకిరేకల్ ఎమ్మెల్యే కృషి ఫలితంగా గత కొన్ని ఎండ్ల నుండి ఇరుకుగా ఉన్న రహదారిని మరింతగా విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. రహదారి విస్తరణతో పాటు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.22 కోట్లు మంజూరు చేసింది. దీంతో నార్కట్‌పల్లి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది. ఇటు హైద్రాబదు - విజయవాడ జాతీయ రహదారి అటు అద్దంకి - నార్కట్‌పల్లి జాతీయ రహదారి నార్కట్‌పల్లి మీదుగా వెళ్ళడంతో వాహనాల సంఖ్య ఎటికేడు రెట్టింపుగా పెరిగింది. శుక్రవారం నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓను విడుదల చేసిన నేపధ్యంలో స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మండల కేంద్రంలో




ఏర్పాటు చేసిన విలేకఋల సమావేశంలో ఆయన నిధుల మంజూరు కాపీని విడుదల చేసి మాట్లాడారు. పట్టణంలో రహదారులను విస్తరించడంతో పాటు సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ ఏర్పాటుకు సిఎం కేసీఆర్ నిధులు మంజూరు చేశారని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి, మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి గార్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఆయన



చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కోట్ల రూపాయలతో ఇప్పటికే అనేక పనులను పూర్తి చేశామని, డబల్ రోడ్డు పనులను టెండర్ల ప్రక్రియ పూర్తవగానే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో చెట్ల నరికివేత

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉపయోగించుకుంటున్నారు. పరిసర ప్రాంతాల్లో బొగ్గుబట్టీలకు సరైన చెట్లు దిరకడం కూడా బొగ్గుబట్టి వ్యాపారులకు ప్రబుత్వ కార్యాలయాల్లో పెరిగిన భారీ చెట్ల పై కన్నుబడి అధికారులను ప్రజాప్రతినిధులను చెట్లను నరికివేసి బొగ్గు బట్టలకు ఉపయోగిస్తున్నారు. నరికిన చెట్లకు వచ్చిన ఆదాయం ఏమవుతుందొ ఎక్కడ ఉందొ ఎవరి దగ్గర ఉందొ ఎవరికి తెలియకపోవడం విశేషం. ఇంచార్జి వైద్యాధికారి వీరేంద్రనాద్ వివరణ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గోడలకు అడ్డంగా ఉన్న చెట్ల తో పాటు విద్యుత్ తీగల కు అడ్డుగా వస్తున్న చెట్లను ఆరోగ్య కమిటీ తీర్మానం మేరకు నరికి వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించేందుకు త్వరలో సెంట్రల్ అధికార బృందం కు వస్తున్నందున ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా అడ్డుగా ఉన్న చెట్లను నరికి వేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ వివరణ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న చెట్లు అప్పుడప్పుడు కొమ్మలు విరిగిపడడం కారణంగా చెట్లను నరికి వేస్తున్నామని ఎంపీడీఓ మల్సూర్ నాయక్ వివరణ ఇచ్చారు. ఎందుకు తీర్మానాలు అలాంటివి ఏమీ లేవని తెలిపారు.

## తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతుంది: శాసనమండలి చైర్మన్ గుత్తా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారన్నారు. ఆంధ్రాలో ముఖం చెల్లక తెలంగాణలో దండులా విరుచుకుపడుతున్నారనా ్నరు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి కనిపిస్తుందని, అందుకే తెలంగాణపై సమైక్యవాదుల కన్ను పడిందన్నారు. మళ్లీ దోచుకునేందుకు తెలంగాణలో రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రధాని మోదీ కూడా బరి తెగించాడని, తెలంగాణపై అడుగడుగునా విషం చిమ్ముతున్నాడన్నారు. దేశంలో ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కూలదోసిందని విమర్శించారు. ఇప్పుడు మోదీ కన్ను తెలంగాణపై పడిందన్నారు. బిజెపి దత్త పుత్రిక వైఎస్ షర్మిళ తెలంగాణలో పాదయాత్ర చేస్తూ అడ్డగోలుగా ఆరోపణలు చేస్తుందన్నారు. అధికారులను జైల్లో పెట్టేలా అవినీతి చేసింది వారి కుటుంబం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 02 ప్రభాతవార్త**




సైబర్ నేరాలపై ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఇన్‌ఛార్జ్, సూర్యాపేట డిఎస్‌పి పి.నాగభూషణం సూచించారు. శుక్రవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై, మహిళల భద్రతపై పోలీస్ కళాబృందంచే నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ.నెం.19 30 కి ఫోన్ చేయాలన్నారు. పోలీస్ శాఖ మహిళల భద్రత కోసం షీ టీం ఏర్పాటు చేసిందని, ఏదైనా ఆపద వస్తే వెంటనే 100కు డయల్ చేయాలని పేర్కొన్నారు. విదా ్యర్థులు తల్లిద ం డ్రుల ఆశయాలకు అనుగుణంగా చెడు వ్యస నాలకు గురికాకుండా విద్యనభ ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పోలీస్ కళా బృందం చేత ఓటిపి త్రాస్, షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100 డయల్ గురించి సోషల్ మీడియా, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీనెం.1930సెల్‌ఫోన్ వలన కలిగే అనర్ధాలు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తదితర అంశాలపై ఆట పాటల ద్వా రా విద్యార్థినీ, విదా ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార ్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్, హెడ్ కా నిస్టేబుల్ మురళీచారి, కానిస్టేబుల్ వెంకన్న, సూర్యాపేట షీ టీం ఇంఛార్జ్ పాండునాయక్, షీ టీం సిబ్బంది ఎల్లారెడ్డి, జాఫర్, సాయిజ్యోతి, శివరామ్, భద్రత సిబ్బంది రజిత, నాగమణి, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ ్య, పోలీ స్ కళాబృందం సభ్యులు ఎల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, గురులింగం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొ న్నారు.

# గుడి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*చింతపల్లి డిసెంబర్ 02 ప్రభాతవార్త*



చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వర్‌నగర్ గొడకొండ్ల గ్రామానికి చెందిన 400 సంవత్సరాల క్రితం నెలకొల్పబడిన శ్రీవేణుగోపాలస్వామి గుడికి గతంలో ఎంతో మంది చైర్మన్‌లుగా వ్యవహరించి అన్ని విధాలుగా గుడిని అభివృద్ధిపథంలోకి తీసుకు వెళ్లారు. నాటి పురాతన దేవాలయం ఎండోమెంట్ కింద ఉండి దేవాదాయ భూములు సైతం ఈ గుడికి కలిగి ఉన్నాయి. అయితే గతంలో అంగిరేకుల గోపాల్ చైర్మన్‌గా విధులు నిర్వహించి 5 సంవత్సరాల కాలపరిమితి పూర్తి కావడంతో నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఎండొమెంట్ శాఖ వారు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గ్రామంలోని అందరి సమన వ్యయంతో వేణుగోపాలస్వామి గుడి నూతన చైర్మన్‌గా కాశగోని యాదగిరి చైర్మన్‌గా ఎన్నిక కాగా డైరెక్టర్లుగా ఆకుతోట నర్సింహ, కట్కూరి నారాయణగౌడ్, ఆరికపల్లి కృష్ణయ్య, గ్యార వెంకటమ్మ, వేద పండితులు వైద్యుల ప్రవీణ శర్మలు నూతన కమిటిగా దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ సమక్షంలో ఎండోమెంట్ పరిశీలకురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక, ప్రమాణ స్వీకార ం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ యాదగిరిని పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర ్పంచ్ కొండూరు శ్రీదేవి, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, వెంకటేశ్వరస్వామి గుడి చైర్మన్ మల్లోజు జగనాచారి, మాసా భాస్కర్, పూల యాదయ్య, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గ్గొన్నారు.

# విద్యార్థులు చెడు మార్గంవైపు ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణించాలి

**- ప్రొఫెసర్, డాక్టర్ రాధాకృష్ణారావు**

*చింతపల్లి డిసెంబర్ 02 ప్రభాతవార్త*



చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో శుక్రవారం భారతి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో విదా ్యర్థులకు భవిష్యత్‌పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్, డా. ఎం.రాధాకృష్ణారావులు విచ్చేసి మాట్లాడుతూ కళాశాలస్థాయిలో నేటి యువత చెడు మార్గంలో ప్రయా ణించకుండా సన్మార్గంలో ప్రయాణించి తాము చదివే విద్యపై ఆసక్తి పెంచు కోవాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అదేవిధంగా ప్రేమ, పెళ్లిలాంటి తొందరపాటి నిర్ణయాలు తీసుకొని క్షణికావేశంలో తమ ఉజ్వల భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దన్నారు. తొందరపాటు నిర్ణయాలతో తమ జీవితాలను కోల్పోవద్దని సూచించారు. అదేవిధంగా సంఘంలో పేరు, ప్రతిష్టలు పొందాలంటే మంచి విద్యా బుద్దులు నేర్చుకొని సమాజ సేవలో కూడా భాగస్వాములు కావాలన్నారు. నేటి సమాజంలో పేద విద్యార్థుల కోసం పై చదువులకు ప్రభుత్వం ఖర్చు చేసే నిధులను సద్వినియోగం చేసుకొని పై చదువులకు వెళ్లాలన్నారు. అదేవిధం గా తల్లిదండ్రులు, గురువులు, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని సూచించారు. ఈ కార్య క్రమ ంలో స్థానిక ప్రిన్సిపాల్ హనుమంతు యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు యాదవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సింహ, కళాశాల బృందం, విదా ్యర్థినీ, విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ఎమ్మెల్యే
# శానంపూడి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్ డిసెంబర్ 02 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణ శివారులోని శ్రీఫణిగిరి సీతారామచంద్రస్వామి గట్టు వద్ద అసంపూర్తిగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణానికి రూ.30 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి 24వ వార్డు కౌ న్సిలర్ గుంజ భవాని, టిఆర్ఎస్ పార్టీ వార్డు అధ ్యక్షుడు ఎడ్ల విజయ్, వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. పేదల మనసులు తెలుసుకొని 1,008 ఇండ్లను డబల్ బెడ్‌రూం ఇండ్లుగా మార్చేందుకు పెద్ద మొత్తంలో ని ధులు తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మిర్యాలగూడ రోడ్డులో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుంజ భవాని, ఎడ్ల విజయ్ మట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఎమ్మెల్యే సైదిరెడ్డి శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తూ పేదల కుటుంబాలలో సంతోషం నింపుతున్నారని కొనియాడారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత అర్హులైన పేదలందరికీ ఇండ్లు వస్తాయని అన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఆయనకు ఎల్లవేళలా అండగా ఉంటామని వార్డు ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమగాని గురవమ్మ, నారంశెట్టి కవిత, తమ్మిశెట్టి నాగమణి, నర్సమ్మ, సత్యావతి, కాసాని బేబి, మంగమ్మ, అంజమ్మ, వసంత, వెంకట రమణ, కిరణ్ తదితరులు పాల్గొనా ్నరు.

## నేడు శౌరివారి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

*మఠంపల్లి డిసెంబర్ 02 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని పునీత శౌరి నగర్‌లో వేంచేసియున్న చర్చిలో శౌరి వారి పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఉదయం శౌరివారి పండుగ సందర్భంగా చర్చి ఫాదర్ మార్టిన్ పసల ఆ ధ్వర్యంలో ప్రత్యేక పూజా కార ్య క్రమాలు జరగనున్నాయి. అనంతరం గ్రామంలో తేరు ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన జరిగే ఈ ఉత్సవాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల ను ండి పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు హాజరై చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తుంటారు. రాష్ట్రంలోని వివిధ చర్చిల ఫా దర్లు, మఠకన్యలు పూజా కార్యక్రమాలలో పాల్గొంటారు. నేడు జరగనున్న శౌరి వారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ ఆర్థిక సాయం

*రాజపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*



రాజపేట మండలం బేగంపేట లో మృతిచెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొత్తపల్లి రవి కుటుంబానికి సామాజిక కార్యకర్త జెల్ల పరమెష్ గౌడ్ 5000 రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు శుక్రవారం సహాయం అందించాడు. ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్ యువసేన సభ్యులు నగేష్,సత్తయ్య,మచ్చేందర్, పాండు, ప్రసాద్, కొండయ్య వెంకటేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

**తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్**

*నూతనకల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీ సంఖ్యలో టిఆర్ఎస్ లో చేరుతున్నారని తుంగతుర్తి శాసనసభ సభ్యుడు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని శాసనసభ సభ్యుల నివాసగృహంలో పార్టీలో చేరారు నూతనంగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ సీనియర్ నాయకులు భూ రెడ్డి సంజీవరెడ్డి, పన్నాల మల్లారెడ్డి , పన్నాల సైదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి ,వెంకన్న మదు తదితరులు పాల్గొన్నారు

# నేరాల పర్యవేక్షణలో సీసీ కెమెరాలు కీలకం : ఎస్సై అంజిరెడ్డి

*అర్వపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*



సీసీ కెమెరాలు వినియోగంతో నేరాలు అదుపులో ఉంటాయని నేరాల పర్యవేక్షణలో సీసీ కెమెరాలు కీలకమని అరవపల్లి ఎస్సై అంజి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లోయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు పోలీసుల మధ్య స్నేహబంధం కలిగి ఉండాలని సూచించారు. నేరాల పట్ల గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాల అదుపు కోసం సీసీ కెమెరాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ, పోలీస్ సిబ్బంది మండవవెంకటేశ్వర్లు గౌడ్, తండు రవికుమార్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టివి బహుకరణ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

మండలంలోని చిన్నకాపర్తి గ్రామం ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యా ర్థుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ కనెక్ట్ సుప్రీం హైద్రాబాద్ ఆధ్వర్యంలో సమకూర్చిన స్మార్ట్ టివిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంచుకొండ సురేంద్ర గుప్తా, సభ్యులు నల్లపాటి బసంత్ గుప్తా, కర్నాటి వెంకటేశ్వర్లు, పద్మ, రాము గుప్తా, ఒరుగంటి సుధాకర్‌గుప్తా, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి సభ్యురాలు ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, ఉపసర్పంచ్ ఆవుల రమేష్, ఎస్ఎంసి చైర్మన్ లింగస్వామి, మాజీ చైర్మన్ కొత్త మల్లేష్, ఉపాధ్యాయులు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahim patnam Branch, Hydera bad is dealing with financing business in the course of business **Smt. Jahara khathun, D/o MD Khasim Khan** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **All that the Plot No.350 Middle Part admeasuring 120 Sq Yds, Situated in Ac.5-10 gts, in Sy.No.446/AA, Ac.10-11 gts, in Sy No.452/a, Ac 8-18 Gts, in Sy No. 454/A, Ac 1-00 Gts, in Sy No.454/AA/2, Ac 6-14 Gts, in Sy No.454/E, Ac 12-37 Gts in Sy No.455, Ac 5-13 Gts in Sy No.456/AA, Ac 1-00 Gts in Sy No. 472/A, Ac 12-27 Gts in Sy No. 445/AA, Ac 1-32 Gts in Sy No. 446/E, Ac 7-19 Gts in Sy No. 456/A, Ac 18-29 Gts in Sy No.457, Ac 9-27 Gts in Sy No.471/AA total admeasuring Ac 100-37 Gts of "MY CITY" KOTRA Village, Veldanda Mandal, Nagarkarnool District TS and Bounded as Follows:-NORTH** : Plot No.350 North Part. SOUTH : Plot No.350 South Part. EAST : Plot No.337. WEST : 60'-0" Wide Road. Towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO,**
**A.SUPRIYA**
Advocates
H.No.2-19/A/10/A,Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad-500 039
**Cell: 9948104019**

# జోరుగా టిఆర్ఎస్‌లో చేరికలు

## మండలంలో ప్రతిపక్ష పార్టీ లు కరువయ్యేనా



*నూతనకల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*

తుంగతుర్తి శాసనసభ సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలనుసారం మండలంలో టిఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కృషి మండల కేంద్రము పాటు అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ కి ప్రతిపక్ష పార్టీలు లేకుండా అన్ని పార్టీల నాయకులను, మాజీ ప్రస్తుత ప్రజా ప్రతినిధులను, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు యూత్ అధ్యక్షులు సైతం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీలోనే చేర్చారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ అధిక ఓటు బ్యాంకు కలిగిన జాతీయ పార్టీ సైతం ఖాళీ అయ్యే అవకాశాలు మండలంలో మెండుగా కనపడుతున్నాయి. టిఆర్ఎస్ లోకి, వరుస చేరికలు ఇటీవల మండల పరిధిలోని మిర్యాల లో పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న ఆధ్వర్యంలో గతంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో ఓటమి గురి అయిన కాంగ్రెస్ అభ్యర్థి సహా ఆ ప్రతిపక్ష పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు సైతం టిఆర్ఎస్ లోనే చేరారు ఇక ప్రతిపక్షం పూర్తిగా కరువైనట్లేని గ్రామ ప్రజలు భావిస్తున్నారు. వెంకేపెల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ ఆధ్వర్యంలో గత ఎన్నికల్లో ఓటమికి గురి అయిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ప్రత్యర్థి తో పాటు ఆ పార్టీకి చెందిన మండల నాయకులు సైతం ఒకేసారిగా 50 మందికి పైగా టిఆర్ఎస్ లో చేరారు ఈ చేరిక తో గ్రామంలో టిఆర్ఎస్ ఏకపక్షంగా మారిందని బావిస్తున్నారు. తాళ్ళసింగారంలో సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల సైది రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిపక్ష జాతీయ పార్టీలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు, యూత్ విభాగం అధ్యక్షుడితో సహా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అసలు ఓటర్లు లేని గ్రామంలో ఏకపక్షంగా టిఆర్ఎస్ అభివృద్ధి చెందింది. ఎడవెల్లిలో సర్పంచ్ కొచ్చర్ల బాబు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు స్వగ్రామామైన ఎడవెల్లి శాసనసభ సభ్యులు ఆదేశాలను సారం పార్టీ బలోపేతం కోసం కృషిచేసి ప్రతిపక్షం లేకుండా వివిధ పార్టీల నాయకులను కార్యకర్తలను భారీ సంఖ్యలో టిఆర్ఎస్ లో చేర్పించారు. నూతనకల్ మండల కేంద్రం పెద్ద గ్రామమైన కాంగ్రెస్ కంచుకోటగా ఉండి గత సర్పంచి ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 800లకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన ఈ గ్రామంలో ప్రస్తుత ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి ఎంపిటిసి పన్నాల రామ మల్లారెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలుపొందిన నాటి నుండి వివిధ పార్టీల నాయకులను కార్యకర్తలను టీఆర్ఎస్ పార్టీలో చేర్పించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. టిఆర్ఎస్‌కు ప్రతిపక్షాలు లేనట్లే, వివిధ గ్రామాలలోని ఇతర పార్టీల ముఖ్య నాయకులను టిఆర్ఎస్ లో చేర్పించుకొని ప్రతిపక్షాలు లేకుండా చేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల వచ్చే ఎన్నికల్లో పూర్తిగా ఎదురులేకుండా, టిఆర్ఎస్ పార్టీ ఏకపక్షంగా విజయం సాధించవచ్చు అని మండల ప్రజలు భావిస్తున్నారు.

# నిరుద్యోగులకు అవకాశం కల్పించాలి : సిపిఐ

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాల యంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో జరుగుతున్న అక్రమాల పైన విచారణ జరిపించి పట్టణ నిరుద్యోగులకు ఉద్యోగాలలో 95% అవకాశం కల్పించాలని శుక్రవారం ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి సిపిఐ 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బబ్బురి మౌనిక శ్రీధర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని పునర్నిర్మానం చేసి ప్రారంభం చేశారని, ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక నిరుద్యోగులకు యాదాద్రి దేవాలయాల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారని అందులో భాగంగానే ఔట్సోర్సింగ్ పద్ధతిలో సుమారు 500 ఉద్యోగాలను నియామకం చేసుకోవడానికి అనుమతులు ఇచ్చారని అన్నారు. కానీ ముఖ్యమంత్రి హామీకి భిన్నంగా దేవాలయం అధికారులు కేవలం 240 ఉద్యోగులకు మాత్రం కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ చేసుకొని గతంలో వివిధ కాంట్రాక్టర్ పద్ధతిలో ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులను ఈ కాంట్రాక్టర్ కిందికే తీసుకోమని మరియు మిగిలిన ఉద్యోగాలలో కూడా స్థానిక నిరుద్యోగులకు గత 7,6, మరియు 4,3 నెలలుగా ఉచితంగా దేవాలయంలో పనిచేస్తున్నటువంటి పట్టణానికి సంబంధించి నటువంటి 90 మంది నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశం కనిపిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మిగిలిన ఉద్యోగాలలో అవకాశం కల్పించకుండా వారికి సంబంధించినటువంటి వ్యక్తులను మరియు వారి కుటుంబ సభ్యులను ఉద్యోగాలలో నియామకం చేసుకున్నారని అన్నారు.గత కొన్ని నెలలుగా కొండపైన ఉచిత సేవ చేసినటువంటి నిరుద్యోగులు ఉద్యోగం రాక తీవ్ర మైన నిరాశతో ఇబ్బందులు పడుతున్నారని కావున ఈ ఉద్యోగలలో జరిగిన అక్రమాల పైన సమగ్ర విచారణ జరిపాలని మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ నిరుద్యోగులకు 95% ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గీతా పనివారాల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం యాదగిరి గుట్టలో వాల్ పోస్టురలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గీతా పనివారల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఈనెల 9, 10 తేదీలలో ఫిర్జాదిగూడలో రాష్ట్ర ద్వితీయ మహాసభ జరుగుతున్నాయని తెలియజేశారు. 1957 సంవత్సరంలో అక్టోబర్ 19, 20 తేదీలలో మాజీ పార్లమెంటు సభ్యులు స్వాతంత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మబిక్షం గారి ఆధ్వర్యంలో గీతా పనివారల సంఘం ఏర్పడడం జరిగిందని సంఘం ఏర్పడి నేటికీ 65 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. గీతా పనివారల సంఘం పోరాటాల వల్లనే ఎక్సిగేషియా పథకం ప్రకటించారని అన్నారు. ఫిర్జాదిగూడలో ఈనెల 9, 10 తేదీల్లో జరిగే రాష్ట్ర ద్వితీయ మహాసభలలో రాష్ట్ర నలుమూల నుండి గీతా కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని 10వ తేదీన జరిగే ప్రతినిధుల మహాసభలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి గీత కార్మికుల భవిష్యత్తు కోసం భవిష్యత్ కార్యక్రమం రూపొందించబడుతుందని ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అయిలి సత్తయ్య, జిల్లా నిర్మాణ బాధ్యులు బోలగాని సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గుండ్ల లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బండపల్లి నరసయ్య, జిల్లా నాయకులు బబ్బురి శ్రీధర్, గుండు వెంకటేష్, మాటూరు మల్లయ్య, గోపగాని రాజు, మరియు గంధమల్ల ఉపేందర్ కొమ్మగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి, యువజనుల పోరు యాత్రను విజయవంతం చేయాలి

*దేవరకొండ, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*



బీసీ విద్యార్థి ,యువజన సమస్యల పరిష్కారం కొరకు డిసెంబర్ 2 నుండి జనవరి 8 వరకు జరిగే పోరు యాత్రకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు సరికొండ జనార్దన్ రాజు పిలుపునిచ్చారు, శుక్రవారం దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థులతో కలిసి పోరు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి యువజనుల సంక్షేమానికి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని , బీసీ సంక్షేమ వసతిగృహ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్, తెలంగాణ గౌడ, గీతా సంఘాల జిల్లా చైర్మన్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి జయంత్, విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ గౌడ్, బి, గీతా, ప్రణవి తదితరులు పాల్గొన్నారు,

## ప్రైవేట్ పాఠశాలలో గల లోపాలు, సమస్యలపై స్పందించని విద్యాశాఖ అధికారులు

*రాజాపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*



రాజపేట మండలంలో గల ప్రైవేట్ స్కూల్స్ మాంటిస్సోరి స్కూల్స్ మరియు ప్రెసిడెంట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సంస్థ వారు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన కంప్లైంట్ పై విచారణ జరిపిన విద్యాశాఖ అధికారులుఅట్టి విద్య సంస్థలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, గత నాలుగు నెలలుగా విద్యాశాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఎన్నో తప్పులు విచారణలో నిరూపితమైనా వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలియడం లేదని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు బొద్దుల నగేష్ కుమార్ ఆరోపించారు శుక్రవారం ఆయన మీడియాకు వివరాలు తెలుపుతూ డిఇఓ నారాయణరెడ్డికి ఎన్నిసార్లు తెలిపిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు తన పరిధిలో లేదని ఆర్జెడి మాత్రమే వారిపై చర్యలు తీసుకుంటారని ఆర్జెడి విజయలక్ష్మిని అడిగితే చర్యలు తీసుకోవాలని డి ఈ ఒకు చెప్పానని డీఈఓ కు అన్ని రైట్స్ ఉన్నాయి ఆయనే చర్యలు తీసుకుంటారని ఇలా ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఎన్నో స్కూల్స్ జిల్లాలో నడుస్తున్నాయని కంప్లైంట్ ఇచ్చిన వాటిపై చర్యలు తీసుకోవడానికి సందిగ్ధంలో ఉన్న అధికారులు కంప్లైంట్స్ లేని స్కూల్ యదేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని తెలియజేశారు. వెంటనే ఇలాంటి స్కూల్స్ జిల్లాలో ఎన్ని ఉన్నాయో తెలుసుకుని వాటిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ యాదాద్రి బువనగిరి జిల్లా అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్ రాజాపేట మండల కేంద్రంలో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో శివమహాపడిపూజలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మాంద్ర రోడ్డులోని పాత శివాలయంలో శివ మహా పడిపూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో శివ స్వాములు నిర్వహించారు.ఆలయ అర్చకులు మురళి స్వామి అర్చకత్వంలో మహాపడిపూజ తెల్లవారుఝామునుండే ప్రారంభమయి అర్ధరాత్రి వరకు కొనసాగాయి.కార్యక్రమాలలో అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్ తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణానికి సహకరిస్తా - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణంలో అన్ని కులాల ఆధ్వర్యంలో శ్రీ మారమ్మతల్లి, ముత్యాలమ్మ తల్లి, కట్ట మైసమ్మ తల్లి, కోట మైసమ్మ తల్లి గ్రామ దేవతలు మరియు శ్రీ కనక దుర్గా మాత దేవాలయాల పునర్నిర్మాణం చేయడానికి తన పూర్తి సహకారాన్ని అందిస్తానని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.శుక్రవారం అన్ని కులాల వారు ఆయనను కలువగా ఆలయాల పునర్నిమాణ పనులను చేపట్టడానికి ముందుకు వచ్చిన వారందరినీ ఆయన అభినందించి తన పూర్తి సహకారాన్ని అందిస్తానని ఆదే విధంగా పట్టణ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ దేవతల ఆలయ నిర్మాణ కమిటీల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 02 ప్రభాతవార్త*

ఈనెల 7వ తేదీన సిపిఐ పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దే



శంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వాలను విపక్ష పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉంటే వారిని వేధించడం, శాసన సభలో చేసిన జీవోలకు గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా కాలయాపన చేయడం అప్రజాస్వామికమన్నారు. గవర్నర్‌ల వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ నిర్వహించే రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*మేళ్ళచెరువు డిసెంబర్ 02 ప్రభాతవార్త*

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 3వ తేది శనివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలోజరుగు మండల సర్వ సభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాల గురించి, ప్రజా సమస్యల గురించి వివరంగా చర్చించాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిఎఫ్‌టియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



*తిరుమలగిరి డిసెంబర్ 02 ప్రభాతవార్త*

ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరిగే బహుజన కార్మిక సంఘాల సమాఖ్య బిఎఫ్‌టియు రాష్ట్ర ప్రధమ మహాసభలు విజయవంతం చేయాలని మహాసభల పోస్టర్‌ను మండలకేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మహాసభలో భవిష్యత్ కార్యక్రమాలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, మండల నాయకులు అబ్బాస్, రఫి, కార్మిక సంఘాల నాయకులు రామచంద్రయ్య, తోమల్లు, తిరుమలయ్య, యాదగిరి, పరుశురాం, నర్సింహయ్య, వెంకన్న, నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 02 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ఎంపిపిఎస్ మాచవరం పాఠశాలలో



శుక్రవారం విద్యార్థులకు సర్పంచ్ షేక్ సలీమా రంజాన్ ఆధ్వర్యంలో ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ గడ్డం లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు కందుల కిరీటం, షేక్ అలీ, గుండు సైదులు, గూడెపు నాగలింగం, ఆవుల వెంకటయ్య, తుమ్మల మట్టపల్లి, ఆవుల చంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణోతు నాగేశ్వరరావు, జక్కుల జయరాం, అంగన్‌వాడీ టీచర్ ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా హాస్పటల్స్‌లో వాస్కులర్ సర్జన్‌ను నియమించండి

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 02 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హాస్పటల్స్‌లో వాస్కులర్ సర్జన్‌ను నియమించాలని డయాబెటిక్ రోగులు జానీ, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డిలు కోరుతున్నారు. డయాలసిస్ చేయించుకునే రోగులు చేతులకు, వక్ష స్థలానికి, మెడకు ఆపరేషన్ చేయడానికి లక్షలాది రూపాయలు ప్రైవేట్ హాస్పటల్స్‌లో డిమాండ్ చేసి తీసుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో వాస్కులర్ సర్జన్‌ను నియమించి డయాలసిస్ రోగులకు ఊరట కలిగించాలని వారు కోరుతున్నారు. హరీష్‌రావు వెంటనే స్పందించి డాక్టర్ కోర్సులలో వాస్కులర్ సర్జన్‌ను నియమించాలని కోరుతున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



*అర్వపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామానికి చెందిన నల్లగుంట్ల రవి తండ్రి రమణయ్య ఇటీవల మరణించారు. శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు దశదినకర్మకు హాజరై రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన సైదులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు టీకాలు వేయించాలి



*అర్వపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

జీవాలకు బొబ్బ రోగ నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి అర్జున్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో జీవాలకు బొబ్బ రోగం నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వివోఎల్‌ఓ పద్మ కునుకుంట్ల మల్లయ్య, బుడిగ కోటి లింగం, జిట్టబోయిన కేశవులు దొమల లింగయ్య, మామిండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



*మద్దిరాల, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మేడుదుల అనిల్ యాదవ్ గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రాకేష్ గౌడ్ శుక్రవారం నాడు హైదరాబాదులోనీ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ నివాసంలో టిఆర్ఎస్ పార్టీ చేసే అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ను వీడి టిఆర్ఎస్లోకి వచ్చిన నాయకులకు గులాబీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారు యూత్ నాయకులు మేడుదుల యాక స్వామి, సాయి, పోతరాజు సతీష్ ,లింగరాజు, భక్తుల సాయి, కొమ్ము రమేష్ రామచంద్రపురం గ్రామానికి చెందిన యూత్ నాయకులు వల్లపు శ్రీకాంత్, లోకేష్, ప్రవీణ్, కొమ్ము చరణ్, రాజు వారితో పాటు పలువురు నాయకులు టిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములు సహజం: ఎమ్మెల్యే భగత్



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 02:*

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నోముల నర్సింహయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా టీఆర్ఎస్‌వి అధ్వర్యంలో నిర్వహించిన బాల, బాలికల నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా బాలుర విభాగంలో మొదటి బహుమతి జెడ్‌పీహెచ్ఎస్ హాలియా, రెండవ బహుమతి న్యూకిడ్స్ స్కూల్ పెద్దవూర, మూడవ బహుమతి అకాంక్షస్కూల్ హాలియా, నాల్గవ బహుమతి మోడల్ స్కూల్ నిడమనూరు, బాలికల విభాగంలో మొదటి బహుమతి బీసీ గురుకుల తుమ్మడం, రెండవ బహుమతి న్యూకిడ్స్ పెద్దవూర, మూడవ బహుమతి మోడల్ స్కూల్ నిడమనూరు నాల్గవ బహుమతి హాలియా పబ్లిక్ స్కూల్ హాలియాలు గెలుపొందారు. కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, ఎన్నమల్ల సత్యం, పిల్లి వెంకట్, రావుల లింగయ్య, డొనిమిక్, రావుల శ్రీను మెండే సైదులు, అర్వ అశోక్, జింకల ప్రసాద్, నల్లమెట్టి భాస్కర్, పాఠవాలల పీడీలు, ప్రధానోపాధ్యాయులు, క్రీడాకారులు, టీఆర్ఎస్‌వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ ఆఫీసర్ల సమావేశం



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 02:*

అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోళ్ల లక్ష్మి అధ్వర్యంలో ఫీల్డ్ అఫీసర్ల సమీక్ష సమావేవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకొని ఉపాధి పనులను కల్పించి జీవానాధారం కల్పించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. అదే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీపీ, ఎంపీడీవోలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీవో శ్యామల, టీఏలు కాశయ్య, ప్రవీణ్, సబిత, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల నూతన కమిటీ ఎన్నిక



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 02:*

స్వర్ణకారుల నూతన కమిటీని శుక్రవారం హాలియాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా స్వర్ణకారుల కమిటీ అధ్యక్షులుగా శంభయ్యాచారి, సెక్రటరీగా జిల్లేపల్లి అంజనేయచారి, ప్రశాంత్‌రెడ్డి, టెసరరీగా తందూరి సత్యనారాయణచారి, గిరి, వైస్ ప్రెసిడెంట్‌గా షాదుల్లా, బ్రహ్మాచారిలను ఎన్నుకున్నారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

*మేళ్ళచెరువు డిసెంబర్ 02 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో శనివారం ప్రచార జాతా సభలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రచార జాతా కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, దస్తగిరి, శ్రీనివాస్, గోస్వామి, గోవిందరావు, శ్రీనివాసరెడ్డి, అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, హేమలత, ఝాన్సీ, సాంబయ్య, నర్సింహారావు, పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే నోముల భగత్

పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:



క్రీడలు మానసికోల్లాసాని ్న పెంపోందిస్తాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య స్మారకార్ధం టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిర్వహించనటు వంటి నియోజకవర్గ స్థాయి బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో న్యూకిడ్స్ పబ్లిక్ స్కూల్ పెద్దవూర బాలబాలికలు రెండవ బహుమతి గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటలతో పాటు చదువులో కూడా రాణించాలన్నారు. యువత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి వైపు గమ్యం చేరుకోవాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

మండల విద్యాధికారి లావూరి బాలు మండలంలోని వివిధ పాఠశాలలను తన పర్యవేక్షణలో భాగంగా సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరి శీలించారు. అందులో భాగంగా ప్రాథమిక పాఠశాలలు అయిన నాయిన వానికుంట, బాసోనిబావితండా, కోమటికుంటతండా, ఎర్రకుంటతండా, పోలేపల్లి, ఏనేమీదిగూడెం, ప్రాథమికోన్నత పాఠశాల పోతునూర్ మొదలగు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొందరూ ఉపాధ్యాయులు పాఠశాల సమయంలో కార్యాలయానికి వెళ్లినట్లు తన పరి శీలనలో గమనించనైనది. కావున ఉపాధ్యాయులందరూ పాఠశాల సమయంలో పాఠశాలలోనే తప్పక విధి నిర్వహణలోఉండాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు కార్యాలయంలో ఏదేని పని ఉన్నచో పాఠశాల సమయం తరువాతనే కార్యాలయానికి రావాలని కోరారు. అంతే కాకుండా సమాచారం లేనిదే పాఠశాల విడిచి వెళ్లరాదని అధికారిక సమావేశాలకు తప్ప మిగతా సమయం మొత్తం విద్య భోదనకే కెటాయించాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులందరూ ఒకేసారి సెలవు తీసుకొనరాదు ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సక్రునాయక్, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:



ఎస్‌సి, ఎస్‌టి, బీసీ విద్యార్థి, యువజనుల హక్కుల సాధన కోసం డిసెంబర్ 2 నుండి జనవరి8 రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పోరుయాత్రను విజయ వంతం చేయాలని బిసి యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ విద్యార్థి సంఘం అధ్యక్షుడు జోగు రమేష్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. పెద్దవూర మండల కేంద్రంలో న్యూవిజన్ జూనియర్ కళాశాలలో పోరుయాత్ర కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి, యువజన శక్తిని నిర్వీర్యం చేస్తూ విద్య, ఉద్యోగ నియామకాలో ్ల తీవ్ర అన్యా యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దవూర మండల కేంద్రంలో బీసీ ప్రీ -మెట్రిక్ హాస్టల్‌ను మంజూరు చేయాలని డిమాండ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు ఓరోజు శ్రీనివాస చారి, మేకల శివయాదవ్, బొడ్డు బాలు, ప్రణవి, గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఇరుముళ్లు

అనంతగిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తెల్లబండ తండా, వసంతాపురం గ్రామాల్లో ఆంజనేయస్వామి, అయ్యప్ప సా ్వమి దీక్షాపరుల ఇరుముడి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కన్నయ్య, భీమ్లా, శ్రీను, శివ, సైదులు, సత్యం, మంగ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో అడ్డంగా చెట్ల నరికివేత

### ఆరోగ్య కేంద్రం, మండలపరిషత్ కార్యాలయాలలో భారీ చెట్ల నరికివేత

### నరికివేతలో ప్రజా ప్రతినిధులు

ఆత్మకూరు ఎస్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:





మొక్కలు పెంచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు పలు పథకాలను ప్రవేశపెట్టి కోట్ల రూపాయలు ఖర్చు చేసి చెట్లను నాటుతుండగా ఆత్మకూరు మండలంలోని ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా 15 నుండి 20 సంవత్సరాల వయసు గల చెట్లను నరికి వేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, మండల పరిషత్ కార్యాలయంలో గత 20 ఏళ్లుగా పెంచిన భారీ చెట్లను ఏదో ఒక సాకు చెప్పి నరికి వేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చెట్లను నరకాల్సి వస్తే తీర్మానం చేసి టెండర్లు పిలిచి నరకాల్సి ఉంది. టెండర్ల ద్వారా చెట్లను నరికిన డబ్బులతో ఆ కార్యాలయంలోని పలు అభివృద్ధి పనులకు సద్వినియోగం చేయాల్సి ఉండగా ప్రజా ప్రతినిధులు అధికారులు చెట్లను నరికే డబ్బులను పంచుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరి శీలించేందుకు త్వరలో సెంట్రల్ బృందం వస్తుందని సాకుతో 15 నుండి 20 ఏళ్ల పెంచిన భారీ చెట్లను శుక్రవారం నరికేశారు. నవిలేనార, వేపచెట్లను సైతం నరికివేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పలుమార్లు భారీగా పెరిగిన చెట్లను నరికి మాజీ ప్రజా ప్రతినిధి బొగ్గుబట్టీలకు ఉపయోగించుకుంటున్నారు. పరిసర ప్రాంతాల్లో బొగ్గుబట్టీలకు సరైన చెట్లు దిరకడం కూడా బొగ్గుబట్టి వ్యాపారులకు ప్రబుత్వ కార్యాలయాల్లో పెరిగిన భారీ చెట్ల పై కన్నుబడి అధికారులను ప్రజా ప్రతినిధులను చెట్లను నరికి వేసి బొగ్గు బట్టలకు ఉప యోగిస్తున్నారు. నరికిన చెట్లకు వచ్చిన ఆదాయం ఏమవుతుందో ఎక్కడ ఉందో ఎవరి దగ్గర ఉందో ఎవరికి తెలియకపోవడం విశేషం. ఇంచార్జి వైద్యాధికారి వీరేంద్రనాద్ వివరణ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గోడలకు అడ్డంగా ఉన్న చెట్ల తో పాటు విద్యుత్ తీగల కు అడ్డుగా వస్తున్న చెట్లను ఆరోగ్య కమిటీ తీర్మానం మేరకు నరికి వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించేందుకు త్వ రలో సెంట్రల్ అధికార బృందం కు వస్తున్నందున ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా అడ్డుగా ఉన్న చెట్లను నరికి వేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ వివరణ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న చెట్లు అప్పుడప్పుడు కొమ్మలు విరిగిపడడం కారణంగా చెట్లను నరికి వేస్తున్నామని ఎంపీడీఓ మల్సూర్ నాయక్ వివరణ ఇచ్చారు. ఎందుకు తీర్మానాలు అలాంటివి ఏమీ లేవని తెలిపారు.

## ప్రతీఒక్కరూ ఓటు హక్కును కలిగిఉండాలి

రామన్నపేట, డిసెంబరు2 ప్రభాతవార్త

అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని స్థానిక తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు, శ్రీ హిందూ కళాశాల ప్రిన్స్‌పాల్ పనకంటి భాస్కర్ రావులు సూచించారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవ గాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని, ఓటు హక్కు ద్వారా మనకు కావాల్సిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, వి.దేవేందర్‌రావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గీతాపనివారల సంఘం మహాసభను విజయవంతం చేయండి

రామన్నపేట, డిసెంబరు2 ప్రభాతవార్త

మేడ్చల్‌లోని ఫిర్జాదీగూడలో ఈ నెల 9న నిర్వహించే గీతాపనివారల సంఘం రాష్ట్ర రెండో మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రహదారి బంగ్లాలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ గత 65సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ గీతాపనివారల సమస్యలపై పోరాడి సాధించుకున్న హక్కులపై మహా సభలలో చర్చించుకోవాలని, ఈ విషయాలపై కీలక తీర్మాణాలను తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ మహాసభలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, గోపగోని మీనయ్య, గంగాపురం యాదయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీసీవో

నడిగూడెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ పరి శీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లోడ్ చేసి మార్కెట్‌కు తర లించాలన్నారు. వర్షాలు కురుస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు పైకం కూడా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో సమస్యలు ఏవైనా ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, సీఈవో యలమందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా బీర్ల

ఆలేరు టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని టీపీసీసీ డెలిగేట్ మెంబర్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం న నగర పురపాలక 6 వార్డు వడ్డెర బస్తిలో దండుగల యాదగిరి, ఆలేటి పాండు అధ్యర్యంలో 50 మంది తెరాస, బీజేపీ నుండి బిర్లా అయిలయ్య సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. అనంతరం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిధులచే కమిటీ హాల్ ను శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో , పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాస్, జిల్లా కార్యదర్శి వల్లపు ఉప్పలయ్య, 1వ వార్డ్ కౌన్సిలర్ చింతల పాణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి, డిసిసి మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, సింగిల్ విండో డైరెక్టర్ కట్టేకొమ్ముల సాగర్ రెడ్డి , రాష్ట్ర సీ్స సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి, కుల నర్సింలు, ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ సతీష్, అంగిడి ఆంజనేయులు, కర్రే అజయ్, బంద్రు జహంగీర్, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి

నడిగూడెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పోలీస్ ఈవెంట్స్‌లో పాల్గొనే మహిళా అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్న నేపథ్యంలో డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వ ర్యంలో శుక్రవారం షాట్‌పుట్‌లను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే ఆశించిన లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. రాత పరీక్షల్లో క్వాలిఫై అయిన అభ్యర్థులందరూ ఈవెంట్స్‌లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకుని ప్రతిభను చాటితే ఉద్యోగాలను పొందవచ్చున్నారు. శిక్షణ ఇస్తున్న పిఇటి పల్లపు నాగేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల డివైఎఫ్ఐ అధ్యక్షుడు జమ్మి ఎల్లయ్య, స్పోర్ట్స్ కన్వీనర్ నోసిన అంజి, అభిమన్యుడు, నవీన్, సతీష్, శ్రీకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

*కోదాడ రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బేతవోలు, జెర్రిపోతులగూడెం, నారాయణపురం, రామాపురం, దుదియాతండా, కాపుగల్లు ప్రాథమిక ఆర్యోగ కేంద్రం పరిధిలోని తొగర్రాయి. మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆకుపాముల, కొక్కిరేణి, ముకుందాపురం, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కలకోవ, తాడ్వాయి గ్రామాలు, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వాయిలసింగారం గ్రామాల్లో 12 ఆరోగ ్య ఉప కేంద్రాలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క ఆరోగ్య ఉప కేంద్రానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రూ. 20 లక్షల చొప్పున బడ్జెట్ మంజూరైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తేవాలని లక్ష్యంతో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజలంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులకు

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

*అనంతగిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోంపంగు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియం (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రతి నెలా పంచాయితీ కార్యదర్శులు తూచా తప్పకుండా వేతనాలు చెల్లించాలని, కార్మికులకు వారంలో ఒక రోజు సెలవు రొటేషన్ పద్దతిన మంజూరు చేయాలన్నారు. గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బందిని నిబంధనలకు విరుద్ధంగా తొలగించరాదని, వారి స్థానంలో మరొకరిని నియమించ కూడదన్నారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు తమ క్షేత్ర పరిధిలో పనిచేస్తున్న సిబ్బందిని మానసికంగా, శారీరంగా ఇబ్బందులకు గురి చేయరాదన్నారు. అన్ని గ్రామపంచాయితీల్లో సిబ్బందికి గ్లౌస్‌లు, కొబ్బరినూనె, సబ్బులు, ఇతర అవసరమైన పనిముట్లు ఇప్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించని




యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఇరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తమలపాకుల విజయ్, కమిటీ సభ్యులు వీరబాబు, సతీష్, ఉపేందర్, దాసరి ప్రసాద్, నాగయ్య, ఏడుకొండలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

*కోదాడ రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు అండగా ఉంటుందని ఎమె ్మల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నయానగర్‌లోని బాప్టిస్టు చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 10 మంది ఫాస్టర్లకు ఆయన తన స్వంత ఖర్చులతో నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ పథకాలన్నింటికి క్రైస్తవులకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. డిసెంబర్ నెల క్రైస్తవులకు ఆధ్యాత్మికంగా ఆరాధ్య మాసమన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకుని క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడి ్డ, నాయకులు చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, కౌన్సిలర్లు కమదన చందర్‌రావు, వంటిపులి రమాశ్రీనివాస్, మదార్, షఫీ, ఖదీర్, అనంతారపు బ్రహ్మాం, జానకి యేసయ్య, సాధిక్, ఫాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, సామేల్, అబ్రహాం, ప్రభుదాస్, జోసఫ్‌రాజు, ఫాల్‌చారి, సురేష్, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని
# రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేత

*కోదాడ రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



మండల పరిధిలోని దొరకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వెంకటేశ్వర్లు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఫ్లెక్సీలు కడుతూ విద్యుద్ఘాతానికి గురై మృతి చెందడంతో భాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పందిరి నాగిరెడ్డి, పాలకి సురేష్‌లు టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి రేవంత్‌రెడ్డికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భాదిత కుటుంబానికి టిపిసిసి అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## గ్రామపంచాయితీ నర్సరీని
# పరిశీలించిన జడ్పీ సీఈవో

*మునగాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలోని నర్సరీని శుక్రవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే హరితహారం నాటికి నర్సరీల్లో



మొక్కలను సిద్ధం చేయాలన్నారు. పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలకు నిత్యం నీరు అందించే విధంగా వన సేవకులు శ్రమించాలన్నారు. గ్రామపంచాయితీ నర్సరీ, క్రిమిటోరియం, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో భూపాల్‌రెడ్డి, సర్పంచ్ గోపిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి రజిత, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వీరయ్య, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న తపాలా శాఖ

*అనంతగిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



దేశ ఆర్థికాభివృద్ధిలో తపాలా శాఖ కీలక భూమిక పోషిస్తుందని సూర్యాపేట పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పోస్టాఫీసుల ద్వారా సేవింగ్స్ ఖాతాలు, భీమా పాలసీలు సేకరించడానికి గోండ్రియాల గ్రామం నుండి ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెల్లూరి లీలావతి, బ్రాంచి పోస్టు మాస్టర్ రమాదేవి, హుజూర్‌నగర్ తపాలా అధికారి మతీన్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లీలావతి మాట్లాడుతూ గ్రామస్తులందరూ విరివిగా పొదుపు చేసుకుని స్వయం సమృద్దిని సాధించాలని పిలుపునిచ్చారు. పోస్టల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ పది సంవత్సరాల్లోపు ఆడ పిల్లలకు సుకన్య ఖాతాలు, నెలవారీ ఆర్‌డిలు, గ్రామీణ తపాలా జీవిత భీమా వంటి ఎన్నో రకాల స్కీములు పోస్టాఫీసుల్లో ఉన్నాయని, ప్రజలందరూ వాటిని ఉపయోగించుకుని లబ్ది పొందాలన్నారు.

# కోనాకార్పస్ మొక్కలను తొలగించాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*




పర్యావరణ వ్యవస్థకు, మానవ జీవ కోటి మనుగడకు ప్రమాదకరంగా మారిన కానోకార్పస్ చెట్లను సమూలంగా తొలగించాలని కోరుతూ కోదాడ మున్సిపాలిటీ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డికి శుక్రవారం పర్యావరణ ఉద్యమ కారుడు కొల్లు లక్ష్మీనారాయణ వినతిపత్రాన్ని అందజేశారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనోకార్పస్ చెట్ల వలన ఎటువంటి ప్రయోజనం లేకపోగా వాటి వేరు వ్యవస్థ వల్ల భూగర్భ జలాలు హరించుకుపోతాయని, వాటి పుప్పొడి, ఆకుల వల్ల గాలి కాలుష్యం చెందుతుందన్నారు. వృక్షశాస్త్రవేత్తలు, అటవీ అధికారులు పేర్కొన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కోనోకార్పస్ మొక్కలపై నిషేదం విధించినప్పటికీ హరితహారంలోనూ, రియల్ వెంచర్లలోనూ విరివిగా పెరుగుతుండడం పట్ల పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కోనోకార్పస్ చెట్లను ఇకపై నాటవద్దని, ఉన్న చెట్లను తొలగించాలనే అంశాన్ని పరిశీలనకు తీసుకుని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# అధిక రక్తపోటుతో ఎన్నో అనర్థాలు

*మునగాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



అధిక రక్తపోటుతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగాం అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి నెలా ఆరోగ్య కార్యకర్త, పల్లె దవాఖానా వైద్యాధికారి, దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరుచుగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదుపులో లేని మధుమేహం, అధిక రక్తపోటు వలన ఎన్నో ప్రమాదాలు ఉన్నాయని, దీని వలన శరీరంలోని ఇతర భాగాలకు సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. బిపి నియంత్రణలో ఉంచుకోవడం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని, ప్రతి రోజు తీసుకునే ఉప్పును తగ్గించాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవితం కోసం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవళి, కవిత, స్టాఫ్‌నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

*కోదాడ రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడుస్తుందని ఎంపిపి చింతా కవితారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ గురువారం జరిగిన సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులకు రూ. 1544 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్, జగీష్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భరంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఏ రాష్ట్రంలో కూడా తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఉమ్మడి జిల్లాకు నిధులు విడుదల చేయడం



పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, గ్రంధాలయ చైర్మన్ రహీం, కౌన్సిలర్లు కోట మధు, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, కందుల చంద్రశేఖర్, గుండెల సూరి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలి

*శాలిగౌరారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కార్యకర్తలంతా నిరంతరం కృషి చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నూక కిరణ్‌కుమార్ యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మండలంలో మరింత ఆత్మవిశ్వాసంతో పని చేసి నియోజకవర్గంలోనే శాలిగౌరారం మండలాన్ని మరోసారి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నూక సత్తయ్యయాదవ్, మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, నాయకులు నిమ్మల కృష్ణమూర్తి, ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, నోముల జనార్ధన్, నక్క శంకరమ్మ మల్లేష్, తాందారి సత్తయ్య,



గూని వెంకటయ్య, బండమీది రమేష్. పెరుమాండ్ల నరేష్, బోడ విజయ్, బోడ దానయ్య, బొమ్మగాని రవి, పడాల యాదగిరి, వాడపల్లి గిరి, కుంభం యాదగిరి, లోడె సత్తయ్య, మొగుల్ల శ్రీను, రావుల సురేష్, కంది సైదులు, తాందారి సోములు, అన్నెబోయిన అనిల్, సాయికుమార్, పెండెల వినయ్, హరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*చింతపల్లి డిసెంబర్ 02 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం పెద్ద పీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్, గొడకొండ్లగ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలనుఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం పని చేసు ్తందని, తెలంగాణ ప్రభుత ్వం ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాలలో ఇంటర ్నల్ రోడ్లు, సిసి రోడ్లు, డ్రేనేజీల కోసం లక్షలాది రూపాయలను గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేటాయిస్తున్నారనా ్నరు. అదేవిధంగా గ్రామాలలో



మిగిలినసమస ్యలను కూడా విడతల వారీగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, జిల్లా మహిళ శిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, స్థానిక సర ్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, ఎంపిడివో రాజు, పిఆర్ఏఈ జీవన్‌సింగ్, విద్యుత్ ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, దళితబంధు జిల్లా కమిటి సభ్యులు మాసా భాస్కర్, శ్రీనివాసరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు అండేకార్ అశోక్, మల్లేష్, మాల్ మార్కెట్ కమిటి వైస్ చైర మ్రన్ కృష్ణారెడ్డి, అక్రమ్ యాదమ్, సిహెచ్.విజయ్, సుమతిరెడ్డి, మల్లోజు జగనాచారి, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ కాశగోని యాదగిరి తదితరులు

# ఘనంగా శ్రీపగడాల కనకయ్య ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం

**- నిరుపేదలకు అండగా శ్రీకనకయ్య ఫౌండేషన్**

*చింతపల్లి డిసెంబర్ 02 ప్రభాతవార్త*

చింతపలి ్ల మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో రిజర్వాయర్ సమీపంలో ఏరా ్పటు చేసిన శ్రీపగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీపగడాల ముత్తు వారి తండ్రి జ్ఞాపకార్ధంగా సేవా సంకల్పంతో ఏరా ్పటు చేసిన ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు, అభాగ్యులకు, విదా ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ తాను ఆపదలో ఉన్నాము అంటే నేను ఉనా ్నను అంటూ శ్రీపగడాల ముత్తు తనకు తెలిసిందే తడవుగా ఆపద్బాందుడిగా ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందిస్తూ గొడకొండ్లలో ఫౌండేషన్ ఏరా ్పటు చేసి రెండవ సంవత్సరం పూర్తి చేసుకొని మూడవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కార్యాలయంలో శివపూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని మీర్‌పేటకు చెందిన మహ్మద్ అలీ పేగు క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. దీంతో వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతుండగా తన స్నేహితుడి ద్వారావిషయం తెలుసుకున్న చైర్మన్



శ్రీపగడాల ముత్తు మహ్మద్ అలీ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికసహాయం అందజేసిన చైర్మన్ పగడాల ముత్తుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాడ్గుల శిరీష, ట్రెజరర్ కళ్యాణ్, ఫౌండేషన్ సభ్యులు శివలింగం, సైదులు, కిషన్, కొండయ్య, ప్రవీణ్, పి.పాపయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లెంకలపల్లి పద్మజకు డాక్టరేట్

*శాలిగౌరారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన లెంకలపల్లి పద్మకు ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ప్రొఫెసర్ మసన చెన్నప్న పర్యవేక్షణలో సినారె ఈ దశాబ్ది కవిత్వం - మానవీయ విలువలు అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిదా ్యలయం డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రొఫెసర్ కాశీం, పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ సాగి కమలాకరశర్మ, తెలుగుశాఖ పూర్వాధ్యక్షుడు ప్రొఫెసర్ సూర్యా ధనుంజయ్, ప్రొఫెసర్ రఘు, విజయలక్ష్మి, వారిజారాణిలు ఆమెను అభినందించారు. డాక్టరేట్ రావడం పట్ల పద్మజ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# కోతులు, కుక్కల బెడద తీర్చాలని వినతి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కోతులు, కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, కార్యదర్శి ఎం. కృష్ణయ్యలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోతులు, కుక్కలు గ్రామంలోని వీధుల్లో సంచరిస్తూ ప్రజలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయని తెలిపారు. వెంటనే వీటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. వినతిపత్రం అందించిన వారిలో గరిషె శేఖర్(చిట్టిబాబు), రెడపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడు పంచాయితీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

మండలంలోని వెలిమినేడు గ్రామపంచాయితీ కార్యదర్శి బి. వెంకటేష్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీవో పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, గ్రామపంచాయితీ సభ్యులతో, సిబ్బందితో దురుసుగా వ్యవ హరిస్తున్నారనని, ఎంపీవో, ఎంపీడీవోలతో మర్యాద లేకుండా మాట్లా తుండడంతో పాటుగా మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారని, కార్యాలయంలోనే ధూమపానం చేస్తున్నారని, తన ఉద్యోగానికి రాజీనామా చేస్తు న్నానని అధికారులకు, కమిటీ సభ్యులకు ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తూ వాయిస్ రికార్డులతో బెదిరిస్తున్నారని, గ్రామస్తుల నుండి డబ్బులు తీసుకుంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా పంచాయితీ రికార్డులలో పేర్లను సవరించడం చేస్తున్నారనే ఆరోపణలతో సస్పెండ్ చేసినట్లు ఎంపీవో తెలిపారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి డిసెంబర్ 02 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచు లక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వంద లాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 135 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న పాదయాత్ర

## పటేల్ రమేష్ రెడ్డి పాదయాత్రకు జన నీరాజనం

**సూర్యాపేట, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**

టిఆర్ఎస్, బిజెపి పాలనలో పెట్రోల్ మరియు డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 33 వార్డులో దండు అరవింద్ రెడ్డి, గణేష్, చిలుముల్ల గోపాల రెడ్డి, 44 వార్డులో పాలవరపు వేణు,గట్టు శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో వార్డు వార్డుకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు పేదలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ముమ్మాటికి టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలతో పేదలకు న్యాయం జరగదు అన్నారు. కాంగ్రెస్ పాలనలో గతంలో పెట్రోల్ లీటర్ 70 రూపాయలు ఉండగా ప్రస్తుతం 110 కి చేరిందని గతంలో డిజిల్ లీటర్ కు 60 ఉండగా బిజెపి,టిఆర్ఎస్ పాలనలో ప్రస్తుతం 100 రూపాయల చేరిందని తెలిపారు. బిజెపి టీఆర్ఎస్ ఒక్క పెట్రోల్ డీజిల్ పేరు మీదనే 25 లక్షల కోట్ల భారం పేదలపై మోపుతున్నాయని మండిపడ్డారు. ఇందులో కేంద్ర వాటా 35 రూపాయలు టిఆర్ఎస్ ప్రభుత్వం వాటా 35 రూపాయలు కాగా 70 రూపాయలు లీటర్ మీదనే వసూలు చేస్తున్నారని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ఏ వార్డు చూసినా చెత్తాచెదారాలు పేరుకు పోతున్నాయని కనీసం మురుగునీరు తీసే పరిస్థితి లేదని మురుగునీరు ప్రవహించక దోమలు వృద్ధి చెంది పట్టణ ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రుల



పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలు రోగాలపై చికిత్సలు తీసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొస్తే ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని హటకెక్కించిందని తెలిపారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ పదేళ్ల పాలనలో 25వేల ఇందిరమ్మ ఇల్లు ఇస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో సూర్యాపేట నియోజవర్గంలో కేవలం 192లో ఇచ్చిందని ఆరోపించారు. పింఛన్లు కొత్త రేషన్ కార్డులు ఏ ఒక్కరికి రావడం లేదని తెలిపారు ఇంట్లో ఒక్కరికి మాత్రమే పింఛన్ ఇచ్చి మరొకరికి ఇవ్వకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం మాయ చేసిందని మండిపడ్డారు. గతంలో ఎన్నడు లేని విధంగా అగ్గిపెట్టకు, కోడిగుడ్ల కూడా ధరల రెక్కలు వచ్చాయని తెలిపారు. నిజాం పాలనను తలపిస్తున్న టిఆర్ఎస్ పాలనను ప్రజలు తరిమి కొట్టడానికి సిద్ధమయ్యారని తెలిపారు. త్వరలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేద ప్రజల కష్టాలను తీర్చేలా కాంగ్రెస్ పాలన సాగుతుందని తెలిపారు.

# అభివృద్ధికి తగినట్లు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

## ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను మూడు రకాలుగా విభజించాలి ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**సూర్యాపేట, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**

పట్టణాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని అందుకు అనుగుణంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని సూర్యాపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని 2, 8, 11, 20 వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణంలోని అన్ని వార్డుల్లో ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గృహ యజమానులు తప్పని సరిగా తడి-పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ ట్రాక్టర్లకు, ఆటోలకు అందివ్వాలన్నారు. వొంటి ఇంట్లో నుండి వెలుబడే చెత్త తడిచెత్త అని ,ఇతర చెత్త పొడి చెత్త అన్నారు. హానికర మెయిన చెత్త అనగా సిరంజులు,న్యాప్కిన్ లు,బల్బులను సపరేట్ గా చేసి అందివ్వాలని ప్రజలకు అవగాహన



కల్పించారు. గృహ యజమానులు తప్పని సరిగా హోమ్ కంపోస్ట్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల ను నిర్మూలించుటలో భాగంగా ఇంటి నుండి బయటకు వెళ్లే టప్పుడు విధిగా క్లాత్ సంచి, మాంసాహారం లకు టిఫిన్ డబ్బ, పాలు పెరుగు కొరకు బాటిల్స్ తీసుకొని వెళ్లాలన్నారు. వారోత్సవములు జరుగు వార్డులో ప్రతిరోజు పదిమంది చొప్పున పారిశుధ్య సిబ్బందిని ఎంగేజ్ కు తీసుకొని వార్డులను పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను మూడు రకాలుగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించి పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ వార్డ్ కౌన్సిలర్లు మామిడి గౌరయ్య , ఎడ్ల గంగా భవాని, అన్నెపర్తి రాజేష్, కో -అప్షన్ మెంబర్ వెంపటి సురేష్ , మున్సిపల్ కమిషనర్ బైరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, బండి జనార్ధన్ రెడ్డి ,హెల్త్ అసిస్టెంట్ సురేష్, శివప్రసాద్, 8వ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కడారి సతీష్ యాదవ్, వార్డ్ అధికారులు,జవాన్లు, వార్డ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ఆర్ పి లు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు .

# ఉత్సాహభరితంగా భగవద్గీత పోటీలు

**సూర్యాపేట, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**

భగవద్గీత జయంతి సందర్భంగా స్థానిక భగవద్గీత మందిరం నందు దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపుగా 200. మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను ఐక్యవేదిక నిర్వాహకులు ఎన్ సిహెచ్ వేణుగోపాలచార్యులు, తోట శ్యామ్ ప్రసాద్, నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్, డాక్టర్ సుధీర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ భగవద్గీత పఠనం వలన విద్యార్థులకు ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణం, ఆధ్యాత్మిక వికాసం కలుగుతుందని అన్నారు. మానవ జీవితంలోని అన్ని రకాల సమస్యలకు భగవద్గీత పరిష్కారం చూపుతుందని అన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు గోవిందమాల భక్త బృందం వారిచే బహుమతులు, ప్రసంశ పత్రాలు



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక సభ్యులు దరూరి రామానుజా చార్యులు, ఉపేంద్ర శర్మ, మొరిశెట్టి రామ్మూర్తి, అనంతుల సూర్యనారాయణ, మనసాని రామ్మూర్తి, మీసాల పుల్లయ్య, తోట రమేష్, ఈగ వెంకటేశ్వర్లు, ఆమంచి జగదీశ్వర్, గట్ల సోమయ్య, దంతాల నాగరాజు, గుండా శ్రీనివాస్, అన్నపూర్ణ, ప్రశాంతి, వంగాల అరుణ, స్వాతి, గజ్జల రవిందర్, తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**అర్వపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామానికి చెందిన నల్లగుంట్ల రవి తండ్రి రమణయ్య ఇటీవల మరణించారు. శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు దశదినకర్మకు హాజరై రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన సైదులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్ షిప్ రద్దు వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరం

**పెన్‌పహాడ్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**



ఈ ఆర్థిక సంవత్సరం నుండి 8వ తరగతి లోపు చదువుతున్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈ బీసీ పేద విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్ షిప్ ఇవ్వబోమని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించటం సరైనది కాదని తక్షణమే ఈ ప్రకటనను వెనుక్కు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ క్రిష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్ షిప్ వారి చదువులకు కొంత ఉపశమనం కలుగుతుందని ప్రస్తుతం ఉచిత నిర్బంధ విద్య సాకుగా చూపుతు 9 ,10 వ తరగతుల విద్యార్థులకె స్కాలర్ షిప్ పరిమితం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంకుట్ర చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులు చదువుకు దూరంగా డ్రాప్ అవుట్ గా పెరిగిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం 100% అక్షరాస్యత సాధించాలని ఒకపక్క చెపుతూనే మరొకపక్క ఇలాంటి ప్రమాదకరమైన నిబంధనలు తేవడంతో లక్ష్యం నెరవేరదని అన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీవాలకు టీకాలు వేయించాలి

**అర్వపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**



జీవాలకు బొబ్బ రోగ నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి అర్జున్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో జీవాలకు బొబ్బ రోగం నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ పద్మ కునుకుంట్ల మల్లయ్య, బుడిగ కోటి లింగం, జిట్టబోయిన కేశవులు దొమల లింగయ్య, మామిండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**మద్దిరాల, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మేడుదుల అనిల్ యాదవ్ గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రాకేష్ గౌడ్ శుక్రవారం నాడు హైదరాబాదులోనీ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ నివాసంలో టిఆర్ఎస్ పార్టీ చేసే అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్సు వీడి టిఆర్ఎస్లోకి వచ్చిన నాయకులకు గులాబీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారు యూత్ నాయకులు మేడుదుల యాక స్వామి, సాయి, పోతరాజు సతీష్ ,లింగరాజు, భక్తుల సాయి, కొమ్ము రమేష్ రామచంద్రపురం గ్రామానికి చెందిన యూత్ నాయకులు వల్లపు శ్రీకాంత్, లోకేష్, ప్రవీణ్, కొమ్ము చరణ్, రాజు వారితో పాటు పలువురు నాయకులు టిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బియ్యం పంపిణీ

**ఆలేరు టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**

ఆలేరు నగర పురపాలక 6 వ వార్డు బహదూర్ పేట వట్టిపల్లి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ మెంబర్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, బీర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీర్ల అయిలయ్య సహకారం తో బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగడి ఆంజనేయులు, ప్రశాంత్,కుటుంబ సభ్యులు వట్టిపల్లి వినయ్,వట్టిపల్లి అంజయ్య,వట్టిపల్లి శివకుమార్ వట్టిపల్లి లక్ష్మి, కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# వృద్ధురాలి హత్య

## ఆపై బంగారు ఆభరణాల అపహరణ

## నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

*చౌటుప్పల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

చేసిన అప్పులు తీర్చలేక, మద్యంకు బానిసైన వ్యక్తి బాల్య స్నేహితుడి తల్లిని చంపి బంగారు ఆభరణాలను అపహరించుకెళ్లిన నిందితుడ వివరాలను యాదాద్రి జోన్ డిసిపి కె.నారాయణరెడ్డి శుక్రవారం భువనగిరిలోని తన కార్యాలయంలో మీడియాకు వివరించారు. డిసిపి నారాయణరెడ్డి వెల్లడించిన హత్యా సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొయ్యలగూడెంకు చెందిన హత్య చేసులో ముంద్దాయి అయిన ఆటిపాముల రామాంజనేయులు(46), అదే గ్రామానికి చెందిన బాల్య మిత్రుడు అయిన బీమనపల్లి బాలక్రిష్ణ తల్లి అయిన బీమనపల్లి అనంతమ్మ(72) ఒంటరిగానే గ్రామంలో నివసిస్తుంది. ముద్దాయి అయిన రామాంజనేయులు మద్యంకు బానిస కావడం, ఇటీవల పిల్లల చదువు, ఇంట్లో శుభ కార్యాలకు ఖర్చు కావడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురౌతున్నాడు. ఈ క్రమంలో అనంతమ్మ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను అపహరించుకెళ్లి తాను చేసిన అప్పులు తీర్చుకోవాలని కుట్ర పన్ని ఒంటరిగా ఉన్న సమయంలో మద్యం, ఒక బ్లేడ్‌ను తీసుకుని అనంతమ్మ నివాసం ఉంటున్న ఇంటికి వెళ్లాడు. అక్కడికి వెళ్లిన తర్వాత మాటలు చెబుతూ వృద్దురాలు అయిన అనంతమ్మకు మద్యం తాగించాడు. మద్యం మత్తులు తూలుతున్న మృతురాలి తన వెంట తెచ్చుకున్న బ్లేడ్‌తో అతి కిరాతకంగా గొంతుకోసి అతి దారుణంగా హతమార్చాడు. అక్కడితో ఆగకుండా ఒంటిపై ఉన్న బంగారు చైన్, బంగారు చెవి పోగులు, ముక్కు పుడకలను దోచుకుని అక్కడి నుంచి పారిపోయాడు. దోచుకున్న బంగారు చైన్‌ను అదే గ్రామానికి చెందిన జెల్లా భిక్షపతి వద్దకు వెళ్లి తన భార్య నగదు అని చెప్పి నమ్మించి కుదువ పెట్టుకుని డబ్బులు ఇవ్వమని అడిగాడు. అతను అందుకు ఒప్పుకోకపోవడంతో బలవంతంగా బంగారు చైన్‌ను అతడి వద్దనే పెట్టి రెండు రోజులైన పర్వాలేదు. డబ్బులు ఇప్పించండి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మిగతా దోచుకున్న నగలను ఇంట్లో పెట్టుకుని మద్యం తాగుతూ తిరుతుండగా, అనుమానం వచ్చి విచారించడంతో చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడి నుంచి 4 తులాల బంగారు గొలుసు, చెవి పోగులు, ముక్కు పుడలు కలిపి అర్ధతులం, స్మార్ట్ ఫోన్ మొత్తం కలిపి రూ.1 లక్ష విలువచే వస్తువులను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. హత్య చేసును రాచకొండ సిపి మహేష్ భగవత్, అడిషినల్ సిపి సుధీర్‌బాబుల పర్యవేక్షణలో డిసిపి నారాయణరెడ్డి, క్రైమ్ డిసిపి బాలాదేవి, చౌటుప్పల్ ఎసిపి ఉదయ్‌రెడ్డిల ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ వై.మల్లికార్జున్‌రెడ్డి, ఎస్ఐ పాండులు హత్యా కేసును అతి తక్కువ సమయంలో ఛేదించారు. కేసును ఛేదించిన పోలీసులకు అతి త్వరలో రివార్డులను సైతం అందజేయడం జరుగుతుందని డిసిపి నారాయణరెడ్డి తెలిపారు.

# వల్లబాయ్ పటేల్‌తోనే తెలంగాణకు స్వాతంత్ర్యం

*చౌటుప్పల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

సర్దార్ వల్లబాయి పటేల్ నాటి సహసోపేతమైన నిర్ణయం తీసుకోవడంతోనే తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం వచ్చిందని ప్రధాన వక్త శివకుమార్ అన్నారు. నైజాం విముక్తి స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా యాదిద్రి భువనగిరి జిల్లా యువ సమ్మేళనం స్థానిక చికోటి విజయలక్ష్మీ గార్డెన్స్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు శివకుమార్, ఎ.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ నాటి నిజాం పాలకులు తెలంగాణను ఉస్మానిస్తాన్ చేస్తామని హిందుస్తాన్‌తో కలవనివ్వమని అనేక మంది హిందులపై దాడులు, హిందూ దేవాలను కూల్చివేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 13 నెలల ఆలస్యంగా పటేల్ సహసోపేతమైన నిర్ణయంతో రాష్ట్రానికి స్వాతంత్ర్యం సిద్దించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి యువతరానికి తెలియపర్చాలన్నారు. ఈ ఉత్సవాల్లో జిల్లా ఉత్సవ కమిటీ అధ్యక్షులు బి.కృష్ణ, జిల్లా సంఘచాలక్ ప్రకాష్, నల్లగొండ ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ గుండ్ల నాగరాజు, రచ్చ సురేష్, యాదగిరి, చౌటుప్పల్ మండల ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఆలె చిరంజీవి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు బాతరాజు సత్యం, రామనగోని శంకర్, దూడల బిక్షం, దోనూరి వీరారెడ్డి, కడాది కల్పన, రిక్కల సుధాకర్‌రెడ్డి, భిక్షమాచారి, సుర్వి విజయ్, కేతరాజు మహేష్, కొయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్‌బాబు, ఉబ్బు వెంకటయ్య, బాలరాజు, ఎబివిపి, బిజెవైఎం, బిఎంఎస్, ఆర్ఎస్ఎస్, హిందూ వాహిని, సామాజిక కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# జనగాం మాజీ ఎంపిటిసి శంకరయ్యపై దాడి దోపిడి గుండాల హత్యాయత్నం

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామ మాజీ ఎంపిటిసి శంకరయ్యగౌడ్‌పై గొల్లగూడెం వద్ద దారి దోపిడి దుండగులు దాడి చేసి గాయపర్చిన అనంతరం రూ.80 వేల నగదును అపహరించిన సంఘటన గురువారం రాత్రి గొల్లగూడెం నుంచి సర్వేల్‌కు వచ్చే రోడ్డులో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. శంకరయ్య తన సమీప బంధువులు చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో అంత్యక్రియల్లో పాల్గొని తన కుటుంబ సభ్యులతో కలిసి మోటార్ సైకిల్‌పై గొల్లగూడెం మీదుగా జనగాంకు వెళ్తున్నారు. గొల్లగూడెం గ్రామం దాటిన తర్వాత దారిలో మద్యం తాగుతున్న గోదుమగడ్డ మహేందర్‌రెడ్డి, సురుగూరి ఆ నంద్‌రెడి , గోదుమగడ నరేందర్‌రెడ్డిలు దారిలో మద్యం సేవిస్తున్నారు. అటుగా వస్తున్న మోటార్ సైకిల్స్‌ను ఆపి వారి వద్ద నుంచి డబ్బులు గుంజుకునే ప్రయత్నం చేస్తున్న క్రమంలో శంకరయ్య, అతడి బంధువులపై దాడి చేసి వారి వద్ద నుంచి మూడు ఫోన్లు, కొంత నగదును అపహరించుకుని వెళ్లిపోయారని బాదితుడు శంకరయ్య పోలీసులకు చేసిన ఫిర్యాదులో ఆరోపించారు.



# సాగు చేసుకుంటున్న రాచకొండ రైతులకు భూ హక్కులు కల్పించాలి : టిడిపి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

రాచకొండలో రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు తక్షణం ప్రభుత్వం పట్టాలు ఇచ్చి భూ హక్కులు కల్పించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాత ముత్తాతల నుంచి ఈ ప్రాంత గిరిజన రైతులు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవలి కాంలో కొంత మంది రైతులను ఖబ్జాల నుంచి అధికారులు వెళ్లగొట్టారన్నారు. ఏళ్ల తరబడి ఖబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటున్న భూములను రైతులకు ధరణి సైట్‌లో నమోదు చేసి వారికి పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన టిడిపి ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. అదే విధంగా నారాయణపురం నుంచి చండూరు, మర్రిగూడ మండలాలను కలుపుతూ డబుల్ రోడ్డు వేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, ముత్యాల విజయ్‌కుమార్, నెట్టు శ్రీకాంత్, మేకల వెంకటయ్య, వలిగొండ మాధవ్, బోయపల్లి శేఖర్ తదితరులున్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 02 ప్రభాతవార్త :*

మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో కొయ్యడ దేవయ్య గౌడ్‌తో గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుబూతి తెలియజేస్తూ పైళ్ళ ఫౌండేషన్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయాని సర ్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వాకిటి బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం బాల్‌రెడ్డి, సుమన్, మల్లేశ్ గౌడ్, ఆకుల వీరేష్ గౌడ్, కాసుల శివప్రసాద్ గౌడ్, మదు, వెంకటేశ్ గౌడ్, దేవేందర్ గౌడ్, పోచయ్య, సత్తయ్య గౌడ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల తొమ్మిదిన ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన

*తుంగతుర్తి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

తుంగతుర్తి నియోజకవర్గలోని అన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద మరియు బి.ఎల్.ఓ ల వద్ద ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శించనున్నట్లు తాసిల్దార్ రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ జాబితాలో తమ ఓటును పరిశీలించుకోవాలని అన్నారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నచో ఫా8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇట్టి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా గాని నేరుగా పోలింగ్ కేంద్రం బి.ఎ.ల్‌ఓ ద్వారా సమర్పించాలన్నారు. 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 3, 4వ తేదీలలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన ఓటు నమోదుకు ఫారం 6,7 ,8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 1,18,904 పురుషులు 1,17,084 స్త్రీలు తిర్డ్ జండర్ 5, మొత్తంగా 2,35,993 మంది ఓటర్గా నమోదయి ఉన్నారని అన్నారు.

# ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా బీర్ల

*ఆలేరు టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని టీపీసీసీ డెలిగేట్ మెంబర్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం న నగర పురపాలక 6 వార్డు వడ్డెర బస్తిలో దండుగల యాదగిరి, ఆలేటి పాండు అధ్యర్యంలో 50 మంది తెరాస, బీజేపీ నుండి బిర్లా అయిలయ్య సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అనంతరం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిధులచే కమిటీ హాల్ ను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో , పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాస్, జిల్లా కార్యదర్శి వల్లపు ఉప్పలయ్య, 1వ వార్డ్ కౌన్సిలర్ చింతలపాణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి, డిసిసి మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, సింగిల్ విండో డైరెక్టర్ కట్టేకొమ్ముల సాగర్ రెడ్డి , రాష్ట్ర స్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి, కుల నర్సింలు, ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ సతీష్, అంగిడి ఆంజనేయులు,కర్రే అజయ్, బంద్రు జహంగీర్, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 21వ రోజు సు ంకరబోయిన శ్యామ్-నవనీత, గర్దాసు శ్రీను-వాణిల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వోజు మల్లేశంచారి, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేవం, తదితరులున్నారు.

## ఓటరు జాబితాలో విధిగా పేరు నమోదు చేసుకోవాలి

**భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :**

అర్హతగల ప్రతీ ఒక్క ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమీషనర్ నితీష్‌కుమార్ వ్యాస్ తెలిపారు. శుక్రవారం డిల్లీ నుండి సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమీషనర్ నితీష్ కుమార్ వ్యాస్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అడీషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, భువనగిరి ఆర్డిఓ భూపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి ఎలక్షన్ కమీషనర్ నితీష్‌కుమార్ వ్యాస్ మాట్లాడుతూ






ప్రత్యేక ఓటరు సవరణ జాబిత 2023 రూపకల్పనలో భాగంగా అర్హతగల ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఓటరు నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించాలన్నారు. విద్యా సంస్థల్లో విద్యార్థులందరూ తమపేరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ 6 నింపి కొత్త ఓటరుగా నమోదు, ఫామ్ 6బితో ఆధార్ లింగ్ చేసుకోవాలన్నారు. ఫామ్ 8తో ఓటరు కార్డులో మార్పులు, సవరణలు చేసుకోవాలని తెలియజేస్తూ ఓటరు దరఖాస్తులు ఫాములు 6,7,8 వారిగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల విభాగం సూపరిండెంట్ గిరిధర్, డిప్యూటి తహశీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.7.52 లక్షలు

**చౌటుప్పల్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ దేవాలయ ఆవరణలో శుక్రవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గత 63 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.7,52,589ల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ చిట్టేడి వెంకటరెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు డివిజన్ పరిశీలకులు బి.సుమతి పర్యవేక్షణలో ఆలయ కమిటీ ఛైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డిల సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులున్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :**

గుర్తించబడిన అక్రమ, అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ దీపక్‌తివారి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో మున్సిపల్ కమీషనర్‌లు, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో జరిగిన జిల్లాస్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ సమీక్షా సమావేశంలో ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా జిల్లాలోని అన్ని పట్టణాల్లో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న భవన నిర్మాణాలు పరిశీలించడం జరిగిందని, అందులో భాగంగా అక్రమంగా, చట్టవిరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించడం జరిగిందని వీటన్నింటిపై ప్రభుత్వ విధి,విధానాల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆ తదుపరి నిర్ణీత కాలవ్యవధిలో చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో చేపడుతున్న



అక్రమ,అనధికారి చట్టవిరుద్ధమైన నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి అట్టి నిర్మాణాలను తామే స్వచ్ఛందంగా తొలగించుకుని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని లేనియడల పురపాలక సంఘం చట్టం 2019 టిఎస్ బిపాస్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :**



జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2021-22 మరియు జిల్లా స్థాయి మ్యాథ్స్, సైన్స్ ఎన్విరాన్మెంట్ ఎగ్జామ్ ఎక్జిబీషన్ ప్రదర్శణ ఈ నెల 7,8,9 తేది తేదిల్లో విద్యాజ్యోతి హైస్కూల్ రాయగిరిలందు ని ర్వ హించబోతున్నామని జిల్లా విద్యా శాఖ అధికారి కె.నారాయణరెడ్డి పే ర్కొన్నారు. స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ప్రదర్శన విజయవంతం చేయడానికి వివిధ కమిటీలను జిల్లాలోని సెక్టోరియల్ ఆఫీసర్స్, మండల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి బచ్చు లక్ష్మి నారాయణ, డిసిఈబి సెక్రెటరీ పాండు నాయక్, ఏసిజిఈ కృష్ణారెడ్డి, ఎంఈఓలు నాగవర్ధన్‌రెడ్డి, కృష్ణ, శ్రీధర్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నిర్మల, జ్యోతి, జోసెఫ్, ప్రధానోపాధ్యాయులు భరణికుమార్, ఉపాధ్యాయులు రమేష్, రాజశేఖర్, సతీష్, నర్సింహాచారి, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :**

గుర్తించబడిన అక్రమ, అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ దీపక్‌తివారి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో మున్సిపల్ కమీషనర్‌లు, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో జరిగిన జిల్లాస్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ సమీక్షా సమావేశంలో ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా జిల్లాలోని అన్ని పట్టణాల్లో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న భవన నిర్మాణాలు పరిశీలించడం జరిగిందని, అందులో భాగంగా అక్రమంగా, చట్టవిరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించడం జరిగిందని వీటన్నింటిపై ప్రభుత్వ విధి,విధానాల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆ తదుపరి నిర్ణీత కాలవ్యవధిలో చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో చేపడుతున్న అక్రమ,అనధికారి చట్టవిరుద్ధమైన నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి అట్టి



నిర్మాణాలను తామే స్వచ్ఛందంగా తొలగించుకుని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని లేనియడల పురపాలక సంఘం చట్టం 2019 టిఎస్ బిపాస్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.

## ఆయల్‌ఫామ్ తోటలకు డ్రిప్ పరికరాలపై సమీక్ష

**భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :**



జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సూక్ష్మ నీటి పారుదల పథకం స్పెషల్ ఆఫీసర్ శేఖర్ జిల్లాలోని ఆయిల్ ఫామ్ తోటలకు డ్రిప్ పరికరాల మంజూరి స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ రైతులకు త్వరితగతిన డ్రిప్ పరికరాలు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో అమర్చాలని ఆదేశించారు. అనంతరం రాయగిరిలోని ఆయిల్‌ఫామ్ తోటను సందర్శించి డ్రిప్ పరికరాల నిర్వహణ, డ్రిప్ ద్వారా ఎరువులు అందించే ఫర్టిగేషన్ విధానం పై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి వై.సైదులు, వివిధ డ్రిప్ కంపెనీల జిల్లా కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

## బస్వపురం కట్టపై బాధితుల ధర్నా

**భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :**



బస్వపురం ప్రాజెక్టు కట్టపై భూ నిర్వాసితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణరెడ్డి యువసేన అధ్యక్షులు కల్లాస్ రాజు కాళభైరవ మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ, నష్టపోయిన ప్రతీ రైతుకు ప్యాకేజి ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. అలాగే ఇండ్లను నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లిస్తూ వారికి కొత్త పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వల్లందాస్ గండయ్య, రైతులు నర్సింహ, పాండు, అనురాధ, లక్ష్మి, దనరాజు, బాలకృష్ణ, సత్తయ్య, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి స్కాలర్‌షిప్‌ల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :**

ఈ ఆర్థిక సంవత్సరం నుండి 8 తరగతిలోపు ఎస్సి,ఎస్టి,మైనార్టీ,ఈబిసి విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు ఇవ్వబోమని కేంద్ర బిజెపి ప్రకటించడం చాలా దారుణమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. దేశవ్యాప్తంగా రెండు సంవత్సరాలుగా కరోనా, మరోపక్క నిరుద్యోగ సమస్య, ధరల పెరుగుదలతో సామాన్య మానవుడు



కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి చాలా గడ్డుకాలంగా ఉందని ఈ పరిస్థితుల్లో పేద విద్యార్థులకు చదువుకోవడానికి స్కాలర్‌షిప్‌లు ఉపయోగపడుతుంటే ఉన్న అవకాశాన్ని ఎత్తివేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఖోఖో జట్ల ఎంపిక ప్రారంభం

*భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*

ఉమ్మడి జిల్లా ఖోఖో బాలబాలికల జట్ల ఎంపిక ప్రారంభోత్సవం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, జిల్లా యువజన క్రీడాధికారి కె.ధనుంజయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, గ్రంథాలయ కమిటీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, ఎస్‌జిఐ జిల్లా కార్యదర్శి స్టాలిన్, ఉమ్మడి జిల్లా ఖోఖో సంఘం అధ్యక్షులు కురిమిల్ల ఈశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, కోశాధికారి ఏ.విజయ్, ఎన్.నాగేశ్వర్‌రావు, పి.రమేష్‌రెడ్డి, ఏ.మురళి, పి.అంజనేయులు, పి.శ్రీశైలం, పిడి ప్రేమ్, రాం, నరేష్, ఎన్.రామ్, బి.కేశనాగులు, అయిలయ్య, కోచ్‌లు స్వాతి, మౌనిక, నవనీత, నాగపూర్ణ, వందన, పవన్



తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే సహకారంతో జాతీయ పోటీలు భువనగిరిలో నిర్వహిస్తామని అన్నారు.

## ఘనంగా జగత్‌ప్రకాష్ నడ్డా జన్మదిన వేడుకలు

*భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్‌రావు అధ్యక్షతన బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్య శాలల్లో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు మాట్లాడుతూ జెపి నడ్డా ఇలాంటి వేడుకలు మరెన్నో చేసుకుని భరతమాతకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రత్నపురం బల్‌రాం, యువమోర్చ పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం



కపిల్, మైనార్టీ మోర్చ రాష్ట్ర నాయకులు ఎండి.మహమూద్, బిజెపి నాయకులు గౌలికర్ కిషన్‌జీ, రాళ్లబండి కృష్ణమాచారి, తుమ్మల నగేష్, కోళ్ల బిక్షపతి, నామోజు రాజు, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు పంపిణి

*గుండాల, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*

ఇటీవల గుండాల మండలం తుర్కలాపురం గ్రామానికి చెందిన చింత వెంకన్న రోడ్డు ప్రమాదానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చేతిలో చిల్లిగవ్వలేని ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందిస్తూ సిఎంఆర్‌ఎఫ్ నిధుల కింద రూ.2 లక్ష 50 వేల నిధులను మంజూరు చేశారు. ఈ ఎల్‌ఓసి చెక్కును టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, బాధితుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

*బీబీనగర్, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జియాపల్లి గ్రామంలో దళితులకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ దళితబంధు పథకం ప్రవేశపెట్టాడని దళితుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళితుల అభ్యున్నతి కోసమే ఈ దళితబంధు పథకం అని ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ...

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆడ పిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సిఎం కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని అన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

మండలంలోని రాయరావుపేట, జమీలపేట, జియాపల్లి, గూడూరు, ముగ్దుంపల్లి, రావిపహడ్ తండా, బ్రాహ్మణపల్లి, బీబీనగర్, పడమటి సోమారం, వెంకిర్యాల, మక్తా అనంతారం గ్రామాల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,



ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడిన తర్వాతనే గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ ఆశోక్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బానుచందర్, కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, మార్కెట్ కమిటి మాజి వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ చీర అయిలయ్య, సర్పంచ్‌లు బొర్ర సంతోష రమేష్, కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, తలబోయిన గణేష్ యాదవ్, అరిగే సుదర్శన్, ఎర్కల విజయలక్ష్మి పాండురంగం, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్‌రెడ్డి, టిఆర్‌ఎస్ నాయకులు గోలి పింగల్‌రెడ్డి, కొనతం లింగయ్య గౌడ్, పంజాల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*

చేనేత రంగంలో ప్రతిభ కనబర్చిన చేనేత కార్మికులకు శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం రోజు చేనేత రంగంలో ప్రతిభ కనబర్చిన కార్మికులను భువనగిరి నియోజకవర్గం చేనేత సెల్ ఆధ్వర్యంలో పైళ్ల శేఖర్‌రెడ్డి సన్మానించారు. ప్రతిభ కనబర్చిన 30 మంది కార్మికులకు ఎమ్మెల్యే స్వంత నిధులతో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు పెద్దల చక్రపాణి, దేవరాయ కుమార్, సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల బల్‌రాం, కందాడి భూపాల్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, గునిగంటి మల్లేశం, అంకం పాండు, కటకం శ్యాంసుందర్, సీత శ్రవణ్, చింతకింది కిరణ్, బోడ దయానంద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షా ఫీజు తేదిని పొడిగించాలి

*భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*



తెలంగాణ రాష్ట్రం ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహించే వార్షిక పరీక్షకు సంబందించిన పరీక్ష ఫీజు పొడిగించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు పేర్కొన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి రమణికి ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 తేది వరకు పరీక్ష ఫీజు చెల్లించే విధంగా ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం చేసిందని, కానీ పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇప్పటివరకు కళాశాలలో పరీక్ష ఫీజులను కట్టలేకపోయారని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆలోచించి పరీక్షా ఫీజు గడువును పొడిగించాలని సూచించారు. జిల్లాలో ప్రయివేట్, కార్పోరేట్ జూనియర్ కళాశాలలు ఇంటర్ బోర్డు విధించి ఫీజుల కంటే అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఈర్ల రాహుల్, చింతల శివ, జిల్లా సహాయ కార్యదర్శి లావుడ్య రాజు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నలిగొండ సాయికుమార్, విఘ్నేష్, సాయిచరణ్, లక్ష్మీశ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ రద్దు వల్ల విద్యార్థులు చదువులకు దూరం

*భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*

ఈ ఆర్థిక సంవత్సరం నుండి ఎస్సి,ఎస్టి,మైనార్టీ, ఈబిసి పేద విద్యార్థులకు వచ్చే స్కాలర్‌షిప్‌లను ఇవ్వబోమని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించడం సరైందికాదని తక్షణమే ఈ ప్రకటన వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌లు వారి చదువుకు ఎంతో ఉపశమనంగా ఉన్నాయని, ప్రస్తుతం ఉచిత నిర్బంధ విద్యను సాకుగా చూపి 9,10 తరగతుల విద్యార్థులకే స్కాలర్‌షిప్‌లను పర్మిట్ చేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని, దీన్ని వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.

## వైఎస్ఆర్‌టిపి యూత్ పట్టణ అధ్యక్షులుగా ఆమెర్

*భువనగిరి, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులుగా పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన ఆమెర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు అతహార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమెర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షునికి ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ యువత సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కరకాల రమేష్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, వెంకట్, రేవంత్, దిలీప్, గని, సోహెల్, గణేష్, వేణు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కోఆప్షన్ జన్మదిన వేడుకలు

*గుండాల, డిసెంబర్ 02 (ప్రభాతవార్త) :*

సీనియర్ పాత్రికేయులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ జన్మదినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత టిఆర్‌ఎస్ మండల కమిటి కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో పాత్రికేయులు శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేశారు.

## టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి

*బొమ్మలరామారం, డిసెంబర్ 02 ప్రభాతవార్త :*

టిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపిపి చిమ్ముల సుదీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రామస్వామితండా గ్రామ పంచాయతీ నుండి కోమటికుండా తండా వరకు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి హెచ్ఎండిఏ నిధుల క్రింద రూ.48 లక్షలు మంజూరు చేయడంతో ఆమె ఆదేశానుసారం శుక్రవారం శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొలగోని వెంకటేష్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ గూదె బాల్‌నర్సింహ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ జూపల్లి భరత్, రాజనాయక్,



పోశంరెడ్డి, బోనంకూర మల్లేశ్, పాత్యా నాయక్, యాదగిరి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న చలో డిల్లీ

*మోటకొండూర్, డిసెంబర్ 02 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ ఈ నెల 19న చలో డిల్లీ మాదిగల లొల్లి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆ సంఘం నాయకులతో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎస్సి రిజర్వేషన్‌ల వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు, మేదావులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు



గంగపురం రాములు, వెల్పజాల యాదయ్య, బైరపాక నాగరాజు, కాసగల్ల రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కా చెల్లెళ్లుకు ఎంబిబిఎస్ సీట్లు..తల్లిదండ్రుల్లో అనందం

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

ఒకే ఇంట్లో అక్కా చెల్లెళ్లకి ఎంబిబిఎస్ సీట్లు దక్కడంతో కుటుంబ సభ్యుల అనందానికి అవధులు లేవు. మిర్యాలగూడ పట్టణంలోని రాజా రైస్‌మిల్లు అపార్ట్‌మెంట్‌లో నివసించే నగారా అంజలి, రిషిక అక్కా చెల్లెళ్లు 2022లో జరిగిన నీట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించి అక్క అంజలి సంగారెడ్డి జిల్లాలో ఉన్న ఎంఎస్‌అర్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించగా చెల్లెలు రిషిక హైద్రాబాద్‌లోని ఎల్‌బినగర్‌లోని కామినేని మెడికల్ కళాశాలలో సీటు సాధించారు. వారి తండ్రి నగారా



జామా నాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా దామరచర్ల మండలం కొండ్రపోల్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తుండగా తల్లి మంగమ్మ గృహిణి. వారి ఇద్దరి కుమార్తెలు డాక్టర్ సీట్లు సాధించడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్‌రజిని దంపతులు స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పనిచేయాలి

### రాష్ట్ర పరిశీలకులు గోగురెడ్డి లచ్చిరెడ్డి

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

అసెంబ్లీ పరిధిలో ఉన్న అన్ని శక్తి కేంద్రాలు బూత్ కమిటిలతో బలోపేతం చేయాలని రాష్ట్ర పరిశీలకులు అసెంబ్లీ ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజవర్గం పరిధిలోని 88 బూత్‌లలో ప్రతిబూత్‌కు 22మంది చొప్పున నూతన కమిటీలను వేయాలని అదేశించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నిల నాటికి పార్టీని వ్యవస్థాగతంగా ప్రజలలోకి తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు



సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బందారు ప్రసాద్, కొండేటి సరిత, రాయపూడి అశాలత, చిలుకూరి శ్యామ్, బంటు గిరి, భాషా, వేణు, కొండేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు పేదలను అదుకోవాలి: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

స్వచ్ఛంద సంస్థలు పేదలను అదుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ మిర్యాలగూడ అధ్వర్యంలో పేదలకు శుక్రవారం తోపుడు బండ్లు పంపిణీ సుందరయ్యపార్క్‌లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లతో కలిసి పంపిణీ చేశారు. శ్రీచైతన్యడిగ్రీకళాశాల, లియోక్లబ్ సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో పిడిజి లయన్ ఎం.రామానుజాచార్యులు, క్లబ్ అధ్యక్షులు



లయన్ అనంతరెడ్డి, కిరణ్, ఏచూరి భాగలక్ష్మి, లియోక్లబ్ అధ్యక్షులు చైతన్య, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, లయన్ మాశెట్టి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రమేష్, వికలాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోల

## మహిళలపై జరుగుతున్న హింసపై విద్యార్థులకు అవగాహన

### డాక్టర్ జీవన్‌జ్యోతి

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

విద్యార్థినిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని డాక్టర్ జీవన్‌జ్యోతి అన్నారు. శుక్రవారం మహిళలపై హింసను అపండి అనే అంశంపై స్థానిక బకాల్‌వాడ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమె మాట్లాడుతూ అమ్మాయిలు చాల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినట్లయితే మానసికంగా ధైర్యంతో ఎదురుకోవాలని, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లో వివరించారు. సమాజంలో జరుగుతున్న అనేక హింస్మాతక సంఘటనల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలపై జరుగుతున్న హింసలు వాటిని ఎదుర్కోవాల్సిన అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్లు సరిత, శిరీష, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, కస్తూరి ప్రభాకర్, సైదమ్మ, మధుసూదన్, ప్రజాసైన్స్ వేదిక నాయకులు కొండల్‌రెడ్డి, కందుకూరి



## డివైఎఫ్ఐ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 02 ప్రభాతవార్త :*

డివైఎఫ్ఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ అధ్యక్షులు రామస్వామి అనీల్‌రెడ్డి, కార్యదర్శి దుబ్బాక జగన్‌లు అన్నారు. పోచంపల్లి పురపాలక కేంద్రంలో డివైఎఫ్ఐ ఆద్వర్యంలో శుక్రవారం రాజకీయ శిక్షణా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగాన్ని పెంచి యువతకు తీవ్ర అన్యాయాన్ని చేస్తున్నారన్నారు. ఆలేరు పట్టణంలో ఈ నెల 5,6 తేదిల్లో శిక్షణా తరగతుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం యువతపై అవలంబిస్తున్న విధానాలను, విద్య, ఉపాధి అంశాల పై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, శ్రీకాంత్, యాదగిరి, రాములు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మాక్ పార్లమెంట్

*అడ్డగూడూర్, డిసెంబర్ 02 ప్రభాతవార్త :*



మండలంలోని మంగమ్మగూడెం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8,9 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పార్లమెంట్‌లో జరిగే విధి, విధానాలను సమస్యలు ఎలా పరిష్కరించబడతాయి. బిల్లులు ఎలా ఆమోదం పొందుతాయి. శాసనాలు ఎలా రూపొందిస్తారు. వాటి ఏ విధంగా చేస్తారనే అంశాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. పరిపాలన విదానం రాజ్యాంగం మూలాలు, విద్యార్థి దశ నుండే తెలిసినప్పుడే భవిష్యత్‌లో వారికి సమాజం పట్ల, ప్రభుత్వ అమలు తీరు పట్ల అవగాహన ఏర్పడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ రూప తెలిపారు. మాక్ పార్లమెంటరీ సమావేశాలను మిగతా విద్యార్థులందరూ వీక్షించారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

*బొమ్మలరామారం, డిసెంబర్ 02 ప్రభాతవార్త :*



మండలంలోని పక్కీరుగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా శుక్రవారం బెజ్జబోయిన కొండల్ తాటిచెట్టుపై ఎక్కుతుండగా ప్రమాధవశాత్తు కిందకు జారిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా అత్యవసరం ఎక్కువ ఉండడంతో గాంధికి సిఫారసు చేశారు.

## మెగా హెల్త్ క్యాంపు

*బొమ్మలరామారం, డిసెంబర్ 02 ప్రభాతవార్త :*



మండలంలోని పక్కీరుగూడ గ్రామంలో సర్పంచ్ మేడబోయిన గణేష్ ముదిరాజ్ ఆద్వర్యంలో శుక్రవారం ఏఐజి హాస్పిటల్ గచ్చిబౌలి వారి ఆద్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. రూ.10 వేలకు సంబందించిన రక్త పరీక్షలు, స్కానింగ్‌లు ఉచితంగా గ్రామంలో నిర్వహించి మెరుగైన వైద్యం అవసరమున్న వారికి హైదరాబాద్ సిఫారసు చేశారు. బీపి, షుగర్ సంబందిత మందులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రేడియాలజిస్ట్ డాక్టర్ పిఎన్‌రావు, ఎండోస్కోపి డాక్టర్ శుబంకర్, డాక్టర్ ప్రసన్న, అక్షయ్, భవిత, లాబ్ టెక్నీషియన్ సాయికుమార్, నర్సులు సరిత, మౌనిక, వరలక్ష్మి, సెక్రెటరీ పాపయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ఓటర్లు డిసెంబర్ 8లోగా దరఖాస్తు చేసుకోవాలి

### ఓటర్ జాబితా పరిశీలకురాలు విజయేంద్రబోయి

*నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

మార్పు చేర్పులకై నిర్వహిస్తున్న స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు సహకరించాలని ఓటరు జాబితా పరిశీలకురాలు విజయేంద్ర బోయి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో ఓటరు జాబితా పరిశీలకురాలు విజయేంద్ర బోయి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదుపై ఆమె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్‌జాబితా పరిశీలకురాలు విజయేంద్ర బోయి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక పౌరుడు ఓటు హక్కును కలిగి ఉండాలని, జనవరి 1,2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం డిసెంబర్ 8వ తేదీలోగా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు.

**నేడు రేపు ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలు...**

డిసెంబర్ 3,4వ తేదీల్లో జిల్లాలోని 1747 పోలింగ్‌బూత్‌లలో ఓటర్ నమోదు, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా 1 జనవరి 2023 నాటికి 18 సంవత్సరంలు నిండిన ఓటర్‌ను ఓటర్‌గా నమోదుకు సహకరించి నూతన ఓటర్ లను జిల్లాలో అత్యధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. అదే విధంగా 1 ఏప్రిల్ 2023,1 జూలై 2023,1 అక్టోబర్ 2023 నాటికి 18 సం.లు నిండిన వారు కూడా ఫారం 6 ద్వారా బి.ఎల్.ఓలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం స్పెషల్ సమ్మరి రివిజన్ నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఓటరు జాబితాను సవరణ చేస్తూ ఉంటుందన్నారు. జాబితాలో తొలగించాల్సిన పేర్లు ఉంటే ఫారం 7లో ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. చనిపోయిన, షిఫ్ట్ అయిన ఓటర్లు తొలగించాలన్నారు. జాబితా పారదర్శకంగా ఉండేందుకు పొలిటికల్ పార్టీ తరపున ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక బూత్ లెవల్ ఏజెంట్ ను నియమించుకోవాలని సూచించారు.

బి.ఎల్.ఓ, బి.ఎల్.ఏలు సమన్వయంతో పని చేసి తప్పులు లేని పరిశుద్ధమైన ఓటరు జాబితాను సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. అన్ని పొలిటికల్ పార్టీలు ప్రత్యేకంగా దృష్టి సారించి బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించుటకు కళాశాలలలో స్పెషల్ క్యాంపైన్ నిర్వహించాలని తెలిపారు. అప్‌లైన్‌లోతోపాటు యువత ఆన్ లైన్‌లో యన్‌విఎస్‌పి పోర్టల్, ఓటర్ హెల్ప్ లైన్ ఆప్ ద్వారా కూడా చేసుకునేలా అవగాహన కలిగించాలన్నారు. ఓటరు జాబితాలో వచ్చిన అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను డిసెంబర్ డిసెంబర్ 28 లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 1 జనవరి 2023 నాటికి 18 సం.లు నిండిన వారిని అర్హులైన ఓటర్ లతో 5 జనవరి 2023న ఓటర్ తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ఓటర్ కార్డునూ ఆదార్ కార్డుతో అనుసంధించాలని రాజకీయ పార్టి ప్రతినిధులు ఆమెకు విజ్ఞప్తి చేసారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్‌విఈఈపి కార్యక్రమాలులో భాగంగా అన్ని కాలేజిలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించి వారిచే ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అర్.డి.ఓ జయచంద్రరెడ్డి, సూపరిండెంట్ కృష్ణమూర్తి, ఎన్నికల డి.టి.విజయ్, పి.లింగస్వామి( బిజెపి), రాంప్రసాద్ (బీఎస్పీ), ఎన్.సత్యం( సిపిఐ), ఎం.డి.సలీం( సిపిఎం), శంకర్ నాయక్(కాంగ్రెస్), పిచ్చయ్య ( టిఅర్ఎస్), రజి యుద్దీన్ (ఎంఐఎం), సత్య నారాయణ (టిడిపి) పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి కృషితో నకిరేకల్ పట్టణ అభివృద్ధి

### మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్

*నకిరేకల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

నకిరేకల్ మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్ల పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో నిధులు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నకిరేకల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మనగర్ జంక్షన్ నుండి ఇనుపాముల జంక్షన్ వరకు 26 కోట్లతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. మూసిరోడ్‌కు రూ.96 లక్షలు, కడపర్తిరోడ్‌కి రూ. 2.94లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రెండు వైపుల డ్రైనేజి నిర్మించి మధ్యలో డివైడర్లు సెంటర్ల లైటింగ్ ఏర్పాటు చేస్తారన్నారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మాధ ధనలక్ష్మినగేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, నడికుడి వెంకటేశ్వర్లు, సోమ యాదగిరి కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కట్టంగూర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని తేలువారిగూడెం-గార్లబాయిగూడెం మధ్యలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన కట్టంగూర్ ఎస్ఐ డి.విజయ్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం ఈదులూరు గ్రామానికి చెందిన వంగూరి సైదులు (22) గురువారం రాత్రి మండలంలోని తేలువారిగూడెం నుంచి గార్లబాయిగూడెంనకు వెళ్తుండగా మార్గమధ్యలో రోడ్డు వెంబడివున్న కల్వర్టు దిమ్మెను ఢీకొట్టగా పక్కనే ఉన్న కాల్వలో పడి అక్కడికక్కడే మృతిచెందాడు.



ఈమేరకు మృతుని కుటింబికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యునిగా నూనె

*డిండి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

ఎఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యునిగా డిండి మండలానికి చెందిన నూనె వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూనె వెంకటస్వామి మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. అసంఘటిత, సంఘటితరంగంలో పనిచేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచనలేకుండా కృషి చేయనున్నట్లు వెల్లడించారు.



## గోరటి శ్రీను మృతి బాధాకరం : ఎంపీపీ

*డిండి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

మండలంలోని గోనకొల్ గ్రామానికి చెందిన గోరటి శ్రీను ప్రమాదవశాత్తు చనిపోవడం బాధాకరమని ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు అన్నారు. శుక్రవారం గోరటి శ్రీను నివాసంలో ఆయన పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బుసిపాక వెంకటయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, నాయకులు రాజేందర్‌రెడ్డి, ప్రేమయ్య, ఏసోపు పాల్గొన్నారు



## సంస్కృతి సంప్రదాయాలకుగుణంగా చేనేత ఉత్పత్తిని అదరించాలి

### మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



చేనేత హస్తకళలను ప్రజలు అదరించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం రెడ్డి కాలనీలోని సమ్మిడివీరారెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉషోదయ చేనేత హస్తకళా మేళాను నిర్వాహకులు జెల్లా సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం భార్గవ్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల్లో భాగమైన చేనేత ఉత్పత్తిని అదరించి ప్రోత్సహించాలన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు విరివిగా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కిశోర్, అశోక్, సైదులుబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని, జిల్లా ఉద్యమంలో భాగంగా జిల్లా సాధన ఉద్యమ నాయకులు సయ్యద్ ఫరూక్, బంటు వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులందరికి మిర్యాలగూడ జిల్లాగా ఏర్పడితే కలిగే లాభాలపై వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక కోటి, రెండు మండలాలు ఉన్న నియోజవర్గాలను ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేసి అన్ని వనరులు, సహజసంపదలు, అర్థికంగా, చుట్టూ వైశల్యాపారంగాను, అర్హతలున్నటువంటి అసియా ఖండంలోనే ప్రథమస్థానంలో రైస్‌మిల్లులు, చుట్టూ అత్యధికంగా పెద్ద మొత్తంలో వరి పండించేది ఏకైక మన మిర్యాలగూడ నియోజకవర్గమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అకిల్, అరవింద్, సాత్విక్, ప్రశాంత్, సూర్యతేజ, ముకేష్, అయేషా, శ్రీజ, హాసిని, శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ బీసీ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు

*నాగార్జునసాగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*



మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల డిగ్రీ కళాశాల నందు ఓటర్‌హక్కుపై అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎలక్షన్ డిటి హరికృష్ణ మాట్లాడుతూ ఓటు నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతుందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వయోజనాలు ఓటుహక్కు నమోదు చేయించుకోవాలని దాని ద్వారానే సరైన ప్రజస్వామ్యంకి నాంది పలుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర తహశీల్దార్ సైదులు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రాజారెడ్డి, ఎలక్షన్ ఆపరేటర్ అంజి, డీగ్రీ కళాశాల ఏటిపి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.